
E KABURU - Digital News Paper
E-PAPER
# ఈ-కబురు
@ekaburu.com
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
హైదరాబాద్ (తేదీ) 15-07-2026 (వారం) బుధవారం సంపుటి: 02 || సంచిక:192 || పేజీలు–6
www.ekaburu.com







## "ఫ్యాబ్లో డ్రైవ్ ఇన్"పై
# చర్యలకు భయమెందుకు..

- అనుమతి లేని అక్రమ షెడ్డులో డ్రైవ్ ఇన్
- రెండు నోటీసులిచ్చి చేతులు దులుపుకున్న అధికారులు
- అధికారుల అండతో అక్రమ నిర్మాణంలో ప్రారంభమైన డ్రైవ్ ఇన్

ఈ-కబురు, శేరిలింగంపల్లి : పేరుగొప్ప సైబరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ అధికారుల తీరు చెప్పేది ఒకటి... చేసేది మరొకటి అన్న తీరుగా ఉంది. వివాదాస్పద లే ఔట్ లో అనుమతి లేకుండా చేపట్టిన అక్రమ నిర్మాణానికి అధికారులు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకోవడం ప్రశ్నార్థకంగా మారింది. నిర్మాణ దశలో అక్రమ నిర్మాణానికి నోటీసులు జారీ చేసిన అధికారులు అనంతరం పట్టించుకోక పోవడంతో ప్రస్తుతం నిర్వాహకులు ఫ్యాబ్లో డ్రైవ్ ఇన్ ను ప్రారంభించారు. ఖాజాగూడలో వివాదాస్పద లే ఔట్ లో వెలిసిన ఫ్యాబ్లో డ్రైవ్ ఇన్ అక్రమ నిర్మాణం వ్యవహారంలో నిర్మాణదారులతో అధికారులు లాలూచీ పడడమా.. లేక బడాబాబుల ఒత్తిడితో చర్యలు తీసుకోలేదా అనే విషయం తేలాల్సి ఉంది.

మిగతా 3లో

## సింగరేణిని నష్టాల
# ఊబిలోకి నెట్టారు!

- భరోసా యాత్రలో బీఆర్ఎస్ కాంగ్రెస్‌లపై మండిపడ్డ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



2



3

## ముద్రగడ ఇకలేరు...

- కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స..
- కాపు ఉద్యమ నేతగా బలమైన ముద్ర...

# ఈసారి రూ.90 కోట్లు



ఈ-కబురు, హైదరాబాద్: అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) మరో లంచగొండి అధికారిపై కొరడా ఝుళిపించింది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీలో (హెచ్ఎండీఏ) చీఫ్ ఇంజినీర్‌గా పని చేస్తున్న బచ్చు రవీందర్‌పై ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన ఆరోపణలపై కేసు నమోదు చేసింది.

2

## అయోధ్య సీఈఓ పదవికి మాజీ ఐపీఎస్ అధికారి దరఖాస్తు..



2

## పాలమూరు– రంగారెడ్డిని నిర్లక్ష్యం చేసిన బీఆర్ఎస్: భట్టి



2

## 24/7 అందుబాటులో కోర్టులు!



3



3

## తెలంగాణలో అడుగంటుతున్న జలాశయాలు



## డేటా డ్రివెన్ గవర్నెన్స్‌తో
# రియల్ టైమ్ రిజల్ట్స్

- అర్జీల పరిష్కారం, క్షేత్ర స్థాయి పర్యటనలు తప్పనిసరి
- ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించాలి
- మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

### నెలవారీ ఆర్థిక నివేదికలతో ఆశించిన పురోగతి

ఈకబురు, అమరావతి, జూలై 14: డేటా డ్రివెన్ గవర్నెన్సుతో రియల్ టైమ్ రిజల్ట్స్ సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దేశించారు. డేటా డ్రివెన్ గవర్నెన్సు ఆధారంగా పాలనను మరింత సులభతరం చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం అన్నారు. దీని కోసం దేశంలోనే మొదటిసారిగా మంత్లీ ఎకనామిక్ రిపోర్టుల ద్వారా వృద్ధిని సమీక్షించుకుంటున్నామని తెలిపారు. ఇక నుంచి ప్రతీ నెలా...

# ఆర్ఆర్ఆర్ ఆరంభించండి

- ఉత్తర భాగం నిర్మాణ పనుల ప్రారంభానికి కేంద్ర కేబినెట్ అనుమతి ఇప్పించండి
- ఫ్యూచర్ సిటీ–బందరు పోర్ట్ గ్రీన్‌ఫీల్డ్ రహదారికి అనుమతులు ఇవ్వండి
- రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయ రహదారి నిర్మించండి
- శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు అటవీశాఖ అనుమతులు ఇప్పించండి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



ఈకబురు,న్యూఢిల్లీ: రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించి ఇప్పటికే 95 శాతం భూ సేకరణ పూర్తయినందున పనుల ప్రారంభానికి కేంద్ర కేబినెట్ అనుమతి ఇప్పించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం గడ్కరీతో ఢిల్లీలోని ఆయన నివాసంలో రేవంత్ భేటీ అయ్యారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని సీఎం కోరారు.

మిగతా 2లో



## అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విమానాశ్రయాలు నిర్మించండి...

2

## ట్రంపరితనం తెచ్చిన తంటా!

ఈకబురు, /అగ్రరాజ్యం అమెరికా ఏకాకి అవుతోందా? మిత్రులు ముఖం చాటేస్తున్నారా? అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు ఆర్థికంగా గుదిబండలవుతున్నాయి? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం అవును అంటున్నారు జాన్ ఫైనర్. న్యూయార్క్‌టైమ్స్ పత్రికలో ఈయన రాసిన కథనం ప్రకారం అధ్యక్షుడి తెంపరితనం కాస్తా పౌరులకు వందల కోట్ల డాలర్ల నష్టం తీసుకొచ్చింది. మిత్రదేశాలనూ వదలకుండా చేస్తున్న హెచ్చరికలు అంతర్జాతీయంగా అమెరికా ఒంటరయ్యేందుకు కారణమవుతోందని విశ్లేషిస్తున్నారు.అధ్యక్షుడిగానే కాదు.. అంతకుముందు కూడా డొనాల్డ్ జే ట్రంప్ వైఖరి వివాదాస్పదమే.

3



# ఈసారి రూ.90 కోట్లు

ఈకబురు, హైదరాబాద్: అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) మరో లంచగొండి అధికారిపై కొరడా ఝుళిపించింది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీలో (హెచ్ఎండీఏ) చీఫ్ ఇంజినీర్‌గా పని చేస్తున్న బచ్చు రవీందర్‌పై ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన ఆరోపణలపై కేసు నమోదు చేసింది. వివిధ కోణాల్లో దర్యాప్తు చేసిన ఏసీబీ సిటీ రేంజ్-1 అధికారులు ఆయన బినామీలను గుర్తించడంతోపాటు కీలక సమాచారం సేకరించారు. దీని ఆధారంగా మంగళవారం హై దరాబాద్, నిజామాబాద్‌ల్లో ఏకకాలంలో తొమ్మిది ప్రాంతా ల్లో సోదాలు నిర్వహించారు. వీటిలో రవీందర్ ఇల్లు, కార్యాలయంతోపాటు ఆయన బంధువులు, బినామీల ఇళ్లుఉన్నాయి.

ప్లాట్లు.. ఫ్లాట్లు.. వ్యవసాయ భూములు

రవీందర్ తన ఉద్యోగాన్ని అడ్డం పెట్టుకుని అవినీతి, అక్రమ మార్గాల ద్వారా ఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఆయా ప్రాంత్లాలో చేసిన సోదాల్లో కొండకల్, కిస్తాపూర్, పసుమాములలో ఐదు ప్లాట్లకు సంబంధించిన పత్రాలు లభించాయి. వీటి అధికారిక విలువ రూ.38,89,700గా ఏసీబీ నిర్ధారించింది. అలాగే నార్సింగి, నానక్‌రామ్‌గూడల్లో రూ.2,07,40,000 విలువైన నాలుగు ఫ్లాట్లు, కొత్తూరు మండలం గూడూరు గ్రామం, శంషాబాద్‌ల్లో రూ.6 లక్షల విలువైన నాలుగు ఎకరాల వ్యవసాయ భూమి, రూ.1,33,58,800 విలువైన మోకిలాలోని శ్రీవారి మెడోస్‌లో 300 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న విల్లా, రూ.3 కోట్ల విలువైన కొండాపూర్‌లోని మసీదు బండ ప్రాంతంలో 300 చదరపు గజాల్లో నిర్మించిన జీ+4 భవనానికి సంబంధించిన పత్రాలు స్వాదీనం చేసుకున్నారు.

అలాగే, రూ.3.82 లక్షల నగదు, 1.44 కేజీల బంగారం, 12.5 కిలోల వెండి ఆభరణాలు స్వాదీనం చేసుకున్నారు. ఆయన ఇంట్లో రూ.17,24,000 విలువైన గృహోపకరణాలు, రూ.9.32 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, రూ.1.16కోట్ల విలువైన నాలుగు వాహనాలు (ఇన్నోవా హైక్రాస్, టాటా సఫారి, ఇన్నోవా క్రిస్టా, మహీంద్రా ఎక్స్‌యూవీ) స్వాదీనం చేసుకున్నారు. వివిధ బ్యాంకు ఖాతాల్లో రూ.45,05,776 బ్యాలెన్స్ ఉన్నట్లు గుర్తించారు.

ఈ స్థిరచరాస్తుల విలువ అధికారిక లెక్కల ప్రకారం రూ.9,24,02,276 ఉంటుందని ఏసీబీ అధికారులు ప్రకటించారు. బహిరంగ మార్కెట్‌లో రూ.90కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ కేసు దర్యాప్తు లో ఉందని, రవీందర్‌ను అరెస్టు చేశామని అధికారులు ప్రకటించారు. విచారణ అనంతరం బుధవారం ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నారు. రవీందర్‌తోపాటు ఆయన కుటుంబీకులు, బినామీలకు సంబంధించిన ఇతర స్థిరచరాస్తులు గుర్తించే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు.

భారీ ప్రాజెక్టుల్లో కీలకంగా..

గత ప్రభుత్వ హయాంలో బీఎల్ఎన్ రెడ్డి చీఫ్ ఇంజనీర్‌గా బాధ్యతలను నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆయన ఆ బాధ్యతల నుంచి వైదొలిగారు. ఆ తరువాత సీనియర్ ఇంజనీర్ పరంజ్యోతి కొంతకాలం చీఫ్ ఇంజనీర్‌గా పనిచేశారు. సీనియారిటీలో భాగంగా రవీందర్‌కు ఈ పదవి దక్కింది. అప్పటి వరకు ఆయన హెచ్ఎండీఏ అనుబంధ సంస్థ అయిన హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) సీజీఎంగా పనిచేశారు. ఇంజనీరింగ్ విభాగంలో వివిధ హోదాల్లో పని చేశారు. ఔటర్‌రింగ్ రోడ్డు నిర్మాణం మొదలుకొని దాన్ని ప్రైవేట్ సంస్థకు లీజుకు ఇవ్వడం వరకు ఆయన హెచ్‌జీసీఎల్ కేంద్రంగా పనిచేశారు.

రెండేళ్ల క్రితం చీఫ్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత సికింద్రాబాద్-శామీర్‌పేట్, ప్యారడైజ్-డెయిరీఫామ్ వంటి భారీ ఎలివేటెడ్ ప్రాజెక్టులు, నగరవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఔటర్‌ను, ప్రధాన కాలనీలను అనుసంధానం చేసే లింకురోడ్లు, కొత్వాల్‌గూడఎకో పార్కు నిర్మాణం, రావిర్యాల నుంచి ఫ్యూచర్‌సిటీ మీదుగా ఆమన్‌గల్ వరకు గ్రీన్‌ఫీల్డ్‌రోడ్డు-1, అలాగే బుద్వేల్ నుంచి కొడంగల్ వరకు గ్రీన్‌ఫీల్డ్‌రోడ్-2 వంటి ప్రాజెక్టులను చేపట్టారు. మరోవైపు బిడ్డింగ్ నోటిఫికేషన్‌లు మొదలుకొని బిడ్‌ల కేటాయింపు, కాంట్రాక్టర్‌ల ఎంపిక, అంచనాల రూపకల్పన, నిధుల కేటాయింపు వంటి అంశాల్లో ఇంజనీరింగ్ విభాగం ఎంతో కీలకమైంది.

కాగా, ఏసీబీ దాడులు హెచ్ఎండీఏలోని ఇంజనీరింగ్, ప్లానింగ్, తదితర విభాగాల్లోని అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించాయి. మంగళవారం ఉదయమే ఏసీబీ దాడుల వార్తలు తెలియడంతో ఇంజనీరింగ్ విభాగానికి చెందిన పలువురు అధికారులు కార్యాలయానికి కూడా రాకుండా దూరంగా ఉండిపోయారు. అదీగాక ఇటీవలి కాలంలో తరచుగా ఏసీబీ దాడులు జరుగుతుండటంతో కొందరు అధికారులు నిర్ణీత పనివేళల్లో కాకుండా ఏదో ఒక సమయంలో మాత్రమే ఆఫీసుకు వచ్చి వెళ్తున్నారు.

## పాలమూరు– రంగారెడ్డిని నిర్లక్ష్యం చేసిన బీఆర్ఎస్: భట్టి

ఈకబురు, స్మల్దకల్/ రాజోళి: బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని తాము పూర్తిచేసి కృష్ణా జలాలతో రైతుల కాళ్లు కడుగుతామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన జోగుళాంబ గద్వాల జిల్లాలో పర్యటించి పలు విద్యుత్ అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపన, ప్రారంబోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సభల్లో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డికి సొంత జిల్లా అయిన పాలమూరులో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి వలసల జిల్లాకు స్వస్తి పలకాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. రాష్ట్రంలో దొరల పాలనకు స్వస్తి పలికి.. ప్రజాపాలనకు పట్టం కట్టిన ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లురవి మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు మరెన్నో పథకాలు అందిస్తుందని, ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకం అందేలా చూడడమే తమ ధ్యేయమన్నారు. శాంతిగనర్‌లో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ దగ్గర ఉప ముఖ్యమంత్రికి అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో నీటి ఎత్తిపోతలు

విజయవంతంగా మొదటి మోటార్‌ను నడిపించిన అధికారులు

కొల్లాపూర్: పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులో మూడేళ్ల తర్వాత మరోసారి నీటి ఎత్తిపోతలు జరిగాయి. 2023 సెప్టెంబర్‌లో మొదటి మోటార్ ద్వారా 2 టీఎంసీల మేరకు నీటిని ఎత్తిపోశారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి ప్రాజెక్టులోని నాలుగు మోటార్లను నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మూడు రోజులుగా ఎల్లూరు లిఫ్టులోని మోటార్లను నడిపించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

ఆదివారం మొదటి పంపు ద్వారా ఎత్తిపోతలు చేపట్టాలని అధికారులు భావించారు. అయితే డ్రై రన్‌లో సాంకేతిక సమస్యలు ఏర్పడడంతో ఇంజనీరింగ్ నిపుణులను పిలిపించి మరమ్మతులు చేపట్టారు. నీటిపారుదల శాఖ ప్రధాన సలహాదారు పెంటారెడ్డి, సీఈ పార్థసారథి, ఎస్ఈ రవీందర్‌లు మరమ్మతు పనులను పర్యవేక్షించారు. విద్యుత్ సరఫరాలో అవాంతరాలు ఏర్పడడంతో సోమవారం కూడా నీటి పంపింగ్ జరగలేదు.

ఎట్టకేలకు మరమ్మతు పనులన్నీ పూర్తిచేసి మంగళవారం సాయంత్రం 6.20 గంటలకు మొదటి మోటారు ద్వారా జరిగిన పంపింగ్ రాత్రి 7.25 గంటలకు వరకు కొనసాగింది. 0.01 టీఎంసీ మేరకు నీటిని నార్లాపూర్ రిజర్వాయర్‌లోకి ఎత్తిపోశారు. మొదటి పంపు ద్వారా నీటి ఎత్తిపోతలు విజయవంతంగా కొనసాగిందని, ఎల్లూరు లిఫ్టులోని మిగతా మూడు మోటార్లను వారానికి ఒకటి చొప్పున డ్రైరన్, వెట్‌రన్ చేపడతామని అధికారులు చెప్పారు.

## అయోధ్య సీఈఓ పదవికి మాజీ ఐపీఎస్ అధికారి దరఖాస్తు..

ఈకబురు,/దిల్లీ: శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు సీఈఓ పోస్ట్‌కు మాజీ ఐపీఎస్ (Ex IPS Officer) అధికారి అమితాబ్ ఠాకూర్ (Amitabh Thakur) దరఖాస్తు చేసుకున్నారు. ఆ పదవి కోసం అమితాబ్ ఠాకూర్ పోటీకి దిగడం యూపీలో చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే..? 1992 బ్యాచ్ యూపీ కేడర్ ఐపీఎస్ అధికారి ఠాకూర్‌పై పలు శాఖాపరమైన ఫిర్యాదుల నేపథ్యంలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 2021 మార్చి 23న అతడిని పదవీ విరమణ చేయించింది. ఆయన పదవీ కాలం 2028 వరకు ఉన్నప్పటికీ.. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఐపీఎస్ స్థానం నుంచి తప్పిస్తున్నట్లు అప్పట్లో ప్రకటించింది. ఆ పదవిలో కొనసాగించడానికి ఆయన అనర్హుడని తెలిపింది. పదవీ విరమణ తర్వాత ఠాకూర్ 'అధికార్ సేన' అనే రాజకీయ పార్టీని ఏర్పాటు చేశారు. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు. కానీ చివరికి ఎన్నికల బరిలోకి దిగలేదు.

విరాళాల దుర్వినియోగం ఆరోపణల నేపథ్యంలో అయోధ్య రామాలయంలో పరిపాలన, ఆర్థిక కార్యకలాపాల నిర్వహణను బలోపేతం చేసే వ్యక్తులను అయోధ్య ఆలయ సీఈఓ (Ram Mandir CEO Post)గా నియమించడానికి శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు సిద్ధమవుతోంది. కాంట్రాక్టు పద్ధతిలో మూడేళ్ల పదవీకాలానికి సీఈవోను నియమిస్తామని, పనితీరు ఆధారంగా తర్వాత పొడిగింపు ఉంటుందని పేర్కొంది. ట్రస్ట్ నిర్ణయాలను అమలు చేయడం, ఆర్థిక వ్యవహారాలు, కార్యకలాపాలు సజావుగా సాగేలా చూడటం వంటి బాధ్యతలను కొత్త సీఈఓ నిర్వర్తించాల్సి ఉంటుంది.



# ఆర్ఆర్ఆర్ ఆరంభించండి

ఈకబురు, న్యూఢిల్లీ: రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించి ఇప్పటికే 95 శాతం భూసేకరణ పూర్తయినందున పనుల ప్రారంభానికి కేంద్ర కేబినెట్ అనుమతి ఇప్పించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం గడ్కరీతో ఢిల్లీలోని ఆయన నివాసంలో రేవంత్ భేటీ అయ్యారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని సీఎం కోరారు. ఆర్ఆర్ఆర్ రెండువైపులా ఏకకాలంలో పనులు ప్రారంభమైతే నిర్మాణం త్వరగా పూర్తవుతుందని, నిర్మాణ వ్యయం తగ్గుతుందని వివరించారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ నుంచి ఏపీ రాజధానికి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మిస్తామని ఏపీ పునర్విభజన చట్టంలో పేర్కొన్నందున వెంటనే ఆ రహదారికి అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్ట్‌కు 12 వరుసల రహదారి మంజూరు చేస్తే హైదరాబాద్-విజయవాడ మధ్య 100 కి.మీ. దూరం తగ్గుతుందని, సరకు రవాణా వేగవంతమవుతుందని సీఎం వివరించారు.

**అటవీశాఖ అనుమతులు ఇప్పించండి**

మన్ననూరు-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి కేంద్ర అటవీ శాఖ అనుమతులు ఇప్పించేందుకు కృషి చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. నల్లమల అభయారణ్యం, శ్రీశైలం ఆలయం, శ్రీశైలం జలాశయాలు ఈ కారిడార్ పరిధిలో ఉంటాయని సీఎం తెలిపారు. అలాగే, హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు ఉన్న రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా మంచిర్యాల నుంచి హైదరాబాద్‌కు ఆరు వరుసల ప్రత్యామ్నాయ రహదారికి అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఈ ప్రత్యామ్నాయ రహదారికి అవసరమైన భూ సేకరణను తాము చేపడతామని తెలిపారు. ఈ ప్రత్యామ్నాయ రహదారి వ్యవసాయ, వ్యాపారపరంగా నూతన అవకాశాలను సృష్టిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఎంపీ రఘువీర్ రెడ్డి, ఆర్అండ్‌బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారు, ఎక్స్‌అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు, స్పెషల్ సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విమానాశ్రయాలు నిర్మించండి...

ఈకబురు, తెలంగాణ రాష్ట్రంలో నిర్మించనున్న వరంగల్ (మామునూరు), ఆదిలాబాద్ విమానాశ్రయాలను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మించాలని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వ్యూహాత్మకంగా, వాణిజ్యపరంగా వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు ఉన్న మెరుగైన పరిస్థితులను సీఎం వివరించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఢిల్లీలోని పౌరవిమానయాన శాఖ కార్యాలయం రాజీవ్ గాంధీ భవన్‌లో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ విమానాశ్రయ పనులపై కేంద్ర మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. రైలు, రోడ్డు మార్గాలతో అనుసంధానమై ఉండడంతో పాటు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఇతర పరిశ్రమలతో వరంగల్ కీలక నగరంగా ఉందని సీఎం తెలిపారు. రానున్న రోజుల్లో పారిశ్రామికంగా మరింతగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం తెలియజేశారు. ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలతో పాటు నల్గొండ జిల్లాలకు కేంద్రంగా వరంగల్ ఉంటుందని సీఎం తెలిపారు. వరంగల్ విమానాశ్రయంలో ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్), ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే భూ సేకరణ పూర్తి చేసినందున టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని కోరారు. 2028, జూన్ 2 నాటికి ఎయిర్‌పోర్ట్ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లపై కేంద్ర మంత్రి, సీఎం చర్చించారు. వరంగల్‌కు ఘనమైన చరిత్ర ఉన్నందున, కాకతీయ చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా డిజైన్లు ఉండాలని భావిస్తున్నట్లు సీఎం తెలిపారు. అందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సుముఖత వ్యక్తం చేశారు. ఆదిలాబాద్‌లో రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఎయిర్ పోర్ట్‌తో పాటు పౌర విమానాశ్రయం నిర్మించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం విజ్ఞప్తి చేశారు. రెండు ఎయిర్‌పోర్ట్‌లకు అవసరమైన భూమిని సేకరించి అందజేస్తామని సీఎం తెలిపారు. వరంగల్ విమానాశ్రయంలో మాదిరే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌లోనూ ఎంఆర్‌వో, ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు నెలకొల్పాలన్నారు. వరంగల్, ఆదిలాబాద్ రెండు విమానాశ్రయాల్లోనూ విమాన శిక్షణ సంస్థలు (FTO) నెలకొల్పాలని సీఎం విజ్ఞప్తి చేశారు. * హుస్సేన్ సాగర్ నుంచి ప్రకాశం బ్యారేజీకి సీ ప్లేన్‌లు నడిపే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సూచించారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కేంద్ర మంత్రి సీఎంకు సూచించారు. సమావేశంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారు, ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు, స్పెషల్ సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్, పౌరవిమానయాన శాఖ సెక్రటరీ మురళీధర్ మోహోల్, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ విపిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

* అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదు: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదని, రాజకీయాలు ఎన్నికల సమయానికే పరిమితం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సమావేశం అనంతరం సీఎం విలేకరులతో మాట్లాడారు. దేశాల అభివృద్ధిలో విమానాశ్రయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణలోనూ విమానాశ్రయాల అభివృద్ధి ద్వారా యువతకు ఉద్యోగాల కల్పన, అభివృద్ధికి తాము పాటుపడుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ అంశాల్లో తమకు సహకరిస్తుందని, ఎక్కడైనా సమస్యలుంటే కేంద్ర మంత్రులను కలిసి చర్చిస్తున్నామని తెలిపారు. ఏవైనా సమాచారలోపం ఉంటే దానిని పరస్పరం మార్చుకోవడం ద్వారా అధిగమిస్తున్నామని తెలిపారు. అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో కేంద్ర మంత్రులను కలిసేందుకు ఢిల్లీకి వస్తున్నామని, దానిపైనా రాజకీయంగా విమర్శలు చేయడం తగదని సీఎం హితవు పలికారు.

*తెలంగాణ మాదిరే ఇతర రాష్ట్రాలు స్పందించాలి..: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

విమానాశ్రయాలతోనే అనేక దేశాలు అభివృద్ధి చెందాయని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో విమానాశ్రయాల ఏర్పాటుకు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనంత త్వరగా తెలంగాణ ప్రభుత్వం విమానశ్రయానికి అవసరమైన భూ సేకరణ చేసి ఇచ్చి చరిత్ర సృష్టించిందని ఆయన అభినందించారు. ఇంత త్వరగా స్పందించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కేంద్ర మంత్రి చెప్పారు. భూ సేకరణ, ఇతర అంశాల్లో దేశంలోని ఇతర రాష్ట్రాలు తెలంగాణ మాదిరే స్పందించాలని కేంద్రం మంత్రి సూచించారు. వరంగల్ సంస్కృతికి అద్దం పట్టేలా విమానాశ్రయ డిజైన్ ఉంటుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఓ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

# డేటా డ్రివెన్ గవర్నెన్స్‌తో రియల్ టైమ్ రిజల్ట్స్

ఈకబురు,,అమరావతి, జూలై 14: డేటా డ్రివెన్ గవర్నెన్సుతో రియల్ టైమ్ రిజల్ట్స్ సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దేశించారు. డేటా డ్రివెన్ గవర్నెన్సు ఆధారంగా పాలనను మరింత సులభతరం చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం అన్నారు. దీని కోసం దేశంలోనే మొదటిసారిగా మంత్లీ ఎకనామిక్ రిపోర్టుల ద్వారా వృద్ధిని సమీక్షించుకుంటున్నామని తెలిపారు. ఇక నుంచి ప్రతీ నెలా... నెలవారీ ఆర్థిక నివేదికలను విడుదల చేస్తామని దానికి అనుగుణంగా రాష్ట్ర పురోగతి కోసం ప్రభుత్వ శాఖలు పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. సచివాలయంలో మంగళవారం మంత్రులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో ఎంఈఆర్‌పై నిర్వహించిన సమావేశంలో సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. నెలవారీ ఆర్థిక నివేదికల ద్వారా ఎప్పటికప్పుడు రెవెన్యూ రాబడులను అంచనా వేసేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. అధికారులు, ఉద్యోగుల నెలవారీ పనితీరును, నైపుణ్యాలను కూడా ఎప్పటికప్పుడు అంచనా వేసుకుని ముందుకు వెళ్తామన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."20192024 మధ్య అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నం అయ్యాయి. రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన కోసం రెండేళ్లుగా సమిష్టిగా పనిచేసాం. ప్రభుత్వ ఆలోచనల్ని అధికార యంత్రాంగం సమర్ధంగా అమలు చేసింది. క్షేత్రస్థాయిలో ఆశించిన మార్పుల్ని కొంతవరకు సాధించగలిగాం. మరిన్ని రంగాల్లో మరింతగా మెరుగుపడాలి. వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా స్వర్ణాంధ్ర2047 విజన్ రూపకల్పన చేశాం. తలసరి ఆదాయం, జీఎస్డీపీ లక్ష్యాలను నిర్దేశించుకున్నాం. సుపరిపాలన అందించేలా ప్రతీ సోమవారం ఆర్టీజీఎస్ నుంచి సమీక్షలతో పాటు 4 సార్లు మంత్రులు, కార్యదర్శుల సమావేశాలు, 7 సార్లు కలెక్టర్ల సదస్సులు నిర్వహించాం. 19 ఎస్ఐపీబీ సమావేశాలు, 52 కేబినెట్ సమావేశాల ద్వారా పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. గత పాలనలో ఏపీపై పారిశ్రామికవేత్తలకు నమ్మకం పోయింది. మేం అధికారంలోకి వచ్చాక పరిస్థితిలో మార్పు తెచ్చాం. దేశంలోనే అత్యధిక పెట్టుబడులు ఆకర్షించాం. ఏపీ పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానంగా మారింది. పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరిగాయి. వనరుల్ని సమర్ధంగా వినియోగించుకోవాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. ఏపీని పారిశ్రామికంగా అగ్రగామిగా నిలబెట్టాలనే ఆలోచనతో పనిచేస్తున్నాం. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర ఇలా అన్ని జిల్లాల్లో అపారమైన వనరులు, పెట్టుబడి అవకాశాలు ఉన్నాయి. రేర్ ఎర్త్ మినరల్స్, సిలికా, గ్రానైట్ , బాక్సైట్ సహా విలువైన వనరులను వాల్యూ అడిషన్ చేసేలా ప్రణాళికలు రూపొందించాం. ఇన్నోవేషన్ ద్వారా మెరుగైన ఫలితాలను సాధించేందుకు అవకాశం ఉంది. టెక్నాలజీ, వనరులు, నాలెడ్జి మన దగ్గర ఉన్నాయి. దానిని అందిపుచ్చుకునే నాయకత్వం మనకు కావాలి. పాలసీలు తీసుకురావటం సులభమే అయినా వాటిని అమలు చేయటమే అత్యంత కీలకం. ఇక నుంచి నెల వారీ ఆర్థిక నివేదికల ద్వారా ముందుకు వెళ్లాలని నిర్ణయించాం. ప్రతీ నెలా ఒకసారి కార్యదర్శులు, హెచ్‌వోడీల సమావేశం ద్వారా ఎప్పటికప్పుడు పురోగతిని సమీక్షించుకుందాం." అని ముఖ్యమంత్రి అన్నారు.

**అర్జీలు వేగంగా పరిష్కరించి ప్రజలకు స్వాంతన**

'గత పాలనలో కొన్ని ప్రభుత్వ శాఖల్లో పనితీరు మెరుగ్గా లేకపోవటంతో ప్రజల నుంచి పెద్దఎత్తున అర్జీలు వచ్చాయి. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టమ్ ద్వారా ఈ అర్జీలను వేగంగా పరిష్కరించి ప్రజలకు స్వాంతన కలిగించాలి. గత పాలకుల వల్ల రెవెన్యూ శాఖలో అధికంగా ఫిర్యాదులు వచ్చాయి. భూ వివాదాలకు సంబంధించిన అర్జీలను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాల్సి వచ్చింది. పీజీఆర్ఎస్‌లో జీరో పెండెన్సీ అనేది లక్ష్యం కావాలని అన్ని శాఖలకూ నిర్దేశిస్తున్నాను. శెట్టిపల్లి, వట్టిచెరుకూరు, కంగుంది, గుటుపల్లి లాంటి ప్రాంతాల్లో భూ సమస్యల్ని పరిష్కరించాం. రీసర్వే ప్రక్రియ ద్వారా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రతీ నెలా 9 తేదీన పంపిణీ చేస్తున్నాం. ఇంకా 72 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయాల్సి ఉంది. ప్రభుత్వ శాఖలు అర్జీల పరిష్కారం కోసం నిబంధనల్లో మార్పులు తీసుకురావడం, లేదంటే చట్టాలను సవరించే అంశంపై విశ్లేషణ చేయాలి. మెరుగ్గా పని చేస్తే 15 శాతం వృద్ధి రేటును సాధించే అవకాశం ఉంది. పాలన సులభతరం చేసేందుకు, రెవెన్యూ వసూళ్లు పెంచుకునేలా కొన్ని ఏఐ టూల్స్ కూడా రూపొందించాం. ఈ ఏడాది వివిధ ప్రభుత్వ శాఖల్లో 24 శాతం మేర రెవెన్యూ వసూళ్లు పెరిగాయి. జీఎస్డీపీ వృద్ధిరేటు 2017తో పోలిస్తే గత ఏడాదిలో 20 శాతం మేర పెరిగింది. కీలకస్థానాల్లో పనిచేస్తున్న కొందరు వ్యక్తులు అభివృద్ధి నిరోధకులుగా పనిచేయటం సరికాదని హెచ్చరిస్తున్నాను.' అని ముఖ్యమంత్రి అన్నారు.

నాలుగు గోడలు దాటి వెళ్లాలి

ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలోనూ పర్యటించాలి. ప్రజల సమస్యలు, వాస్తవాలు తెలియాలంటే క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే. వినూత్న ఆలోచనలతోనే సుపరిపాలనను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లాలి. మూడో ఏడాదిలోకి అడుగు పెట్టినప్పటికీ విద్యుత్ ఛార్జీలను పెంచలేదు. ఐదేళ్ల పాటు విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని చెప్పిన మాటను నిలబెట్టుకున్నాం. తొలిసారి ట్రూ డౌన్‌ను కూడా అమలు చేస్తున్నాం. పట్టిసీమ నీటితో గోదావరి నుంచి కృష్ణా డెల్టా ఆయకట్టుకు నీరు అందించగలుగుతున్నాం. రాష్ట్రంలో చేపట్టిన జల సంరక్షణ కార్యక్రమాలు చక్కగా జరుగుతున్నాయి. ఎల్‌నినో కారణంగా తలెత్తిన తీవ్ర వర్షాభావ పరిస్థితులపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించాలి. ఒక మంచి అధికారి సమస్యలను పరిష్కారిస్తే... అద్భుతంగా పనిచేసే అధికారి అసలు సమస్యలనేవే తలెత్తకుండా చూస్తారనే కోణంలో అందరూ పనిచేయాలి. ముందుచూపుతో అంతా పనిచేస్తేనే మెరుగైన పాలనను, ఫలితాలను ప్రజలకు అందించగలం. 2027 మార్చి నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ఆగస్టు 14 తేదీన అనకాపల్లికి పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను విడుదల చేస్తాం. సెప్టెంబరు 1వ తేదీన వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను కూడా జాతికి అంకితం చేస్తాం. రాష్ట్రంలోని 36 ప్రాజెక్టులను కూడా ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాం. ప్రతీ నెలా జరిగే మంత్లీ ఎకనామిక్ రిపోర్టుల ఆధారంగా ఎప్పటికప్పుడు సమీక్షించుకుని ముందుకు వెళ్దాం. రాష్ట్రాభివృద్ధిలో సహకరిస్తున్న అధికారులు, ఉద్యోగులందరికీ అభినందనలు తెలియచేస్తున్నానని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ సమావేశానికి మంత్రులు, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఆయా శాఖల కార్యదర్శులు, హెచ్ఓడీలు హాజరయ్యారు.

# సింగరేణిని నష్టాల ఊబిలోకి నెట్టారు!

ఈకబురు, /ఆదిలాబాద్, గోదావరిఖని, మంచిర్యాల సిటీ, శ్రీరాంపూర్, మల్హార్: గత భారాస ప్రభుత్వం లాగే ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు సింగరేణిని దోచుకుంటోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. కష్టనష్టాల్లో కూరుకుపోయిన సంస్థను బతికించే బాధ్యత భాజపా తీసుకుందని.. త్వరలోనే కార్మికులకు కేంద్రం మరో శుభవార్త తెలియజేయనుందని హామీ ఇచ్చారు. మంగళవారం 'సింగరేణి భరోసా యాత్ర'లో భాగంగా మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో కిషన్‌రెడ్డితోపాటు భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం పర్యటించింది. శ్రీరాంపూర్, క్యాతనపల్లి, మంచిర్యాల, గోదావరిఖని, మల్హార్‌లలో ఏర్పాటు చేసిన సభలు, కార్మికులతో నిర్వహించిన సమావేశాల్లో నేతలు మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి ప్రసంగిస్తూ.. 'రెండు ప్రభుత్వాలు సంస్థ బొగ్గును వినియోగించుకున్నా రావాల్సిన బకాయిలు ఇప్పించలేకపోయాయి. దీంతో కార్మికులకు వేతనాలు చెల్లించడానికి సింగరేణి ప్రతి నెలా బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. నైనీ బొగ్గు బ్లాకును కేంద్రం సింగరేణికి కేటాయిస్తే.. అప్పటి సీఎం కేసీఆర్ ఏనాడూ అక్కడి ప్రభుత్వంతో మాట్లాడింది లేదు. ఒడిశాలో భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత నైనీ పనులు వేగవంతం చేయించాం. ఇప్పుడు ఆ అభివృద్ధి పనుల టెండర్ల కోసం రాష్ట్ర మంత్రులు కుమ్ములాడుకుంటున్నారు. సింగరేణి అంటే తెలంగాణకు గౌరవం.. కార్మికుల ఆత్మగౌరవం. అందుకే కార్మికులంతా జెండాలు పక్కన పెట్టి సింగరేణిని రక్షించేందుకు నడుం బిగించాలి' అని పేర్కొన్నారు.

దోపిడీ, అక్రమాలకు నిలయంగా..

'కేంద్ర మంత్రిగా తెలంగాణ భవిష్యత్తు ప్రయోజనాల్ని దృష్టిలో పెట్టుకొని ప్రధాని మోదీతో మాట్లాడి తాడిచర్ల గని కేటాయింపునకు చొరవ తీసుకున్నా. ఈ బాహుబలి గని నుంచి 4050 ఏళ్ల వరకు బొగ్గు ఉత్పత్తి చేయవచ్చు. దాదాపు 7 వేల మందికి ఉపాధి లభిస్తుంది. భారాస, కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో సింగరేణి సంస్థ అన్ని రకాలుగా దోపిడీ, కమీషన్లు, అక్రమాలలో కూరుకుపోయింది. భారాస హయాంలో రూ.26 వేల కోట్లు సింగరేణికి కేసీఆర్ అప్పు పెట్టారు. రెండున్నరేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సంస్థను నిర్లక్ష్యం చేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి టోకు వ్యాపారం చేస్తుండగా, ఆయన ఎమ్మెల్యేలు చిల్లర వ్యాపారం చేస్తూ సింగరేణిని నష్టాల్లోకి నెట్టారు. సంస్థకు ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.60వేల కోట్లు ఇవ్వడం లేదు. గతంలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు 118 బ్లాక్‌లకు అనుమతి ఇస్తే రూ.2.60 లక్షల కోట్ల కుంభకోణాలు జరిగాయి. మోదీ నేతృత్వంలోని మా ప్రభుత్వం 12 ఏళ్లుగా నీతిమంతమైన పాలన అందిస్తోంది' అని తెలిపారు.



గోదావరిఖనిలో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి. చిత్రంలో అంజిరెడ్డి, నగేశ్, బాపూరావు, ఈటల రాజేందర్, మహేశ్వర్‌రెడ్డి

మాట విస్మరిస్తున్న రెండు పార్టీలు

భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు మాట్లాడుతూ.. 'ఇచ్చిన మాటల్ని విస్మరించడంలో కాంగ్రెస్, భారాస ప్రభుత్వాలు ఒకే తరహాలో పోటీపడుతున్నాయి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని పక్కన పెట్టి అవినీతికి పెద్దపీట వేస్తోంది' అని ధ్వజమెత్తారు. శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి నెలా రూ.వెయ్యి కోట్లు ఈ ప్రభుత్వం లూటీ చేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీలు ఈటల రాజేందర్, గోడెం నగేశ్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, రామారావు పటేల్, ధన్‌పాల్ సూర్య నారాయణ, వెంకటరమణారెడ్డి, రాకేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, నేతలు రఘునాథరావు, వెంకటేశ్ నేత, వెంకటేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రంపరితనం తెచ్చిన తంటా!

ఈకబురు,/అగ్రరాజ్యం అమెరికా ఏకాకి అవుతోందా? మిత్రులు ముఖం చాటేస్తున్నారా? అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు ఆర్థికంగా గుదిబండలవుతున్నాయి? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం అవును అంటున్నారు జాన్ ఫైనర్. న్యూయార్క్‌టైమ్స్ పత్రికలో ఈయన రాసిన కథనం ప్రకారం అధ్యక్షుడి తెంపరితనం కాస్తా పౌరులకు వందల కోట్ల డాలర్ల నష్టం తీసుకొచ్చింది. మిత్రదేశాలనూ వదలకుండా చేస్తున్న హెచ్చరికలు అంతర్జాతీయంగా అమెరికా ఒంటరయ్యేందుకు కారణమవుతోందని విశ్లేషిస్తున్నారు.అధ్యక్షుడిగానే కాదు.. అంతకుముందు కూడా డొనాల్డ్ జే ట్రంప్ వైఖరి వివాదాస్పదమే.

ఎప్‌స్టీన్ ఫైల్స్ వ్యవహారం కావచ్చు. వివాహం, అక్రమసంబంధాలు, పన్నులు ఎగ్గొట్టడం.. ఇలా బోలెడన్నిసార్లు అంతర్జాతీయంగా చర్చల్లో నిలిచారు. అయితే రెండోసారి గద్దెనెక్కిన తరువాత ఈ వివాదాల జోరు మరింత పెరిగిందేమో అన్న అంచనాలు ఏర్పడ్డాయి. మేక్ అమెరికా గ్రేట్ ఎగేన్(మాగా) నినాదంతో ఎన్నికల్లో విజయం సాధించాక అక్రమ వలసదారులు, టారిఫ్‌లు, వీసాల వంటి విషయాల్లో ట్రంప్ తీసుకున్న నిర్ణయాలు పలుమార్లు విమర్శలకు గురయ్యాయి.

ఈ నేపథ్యంలోనే న్యూయార్క్ టైమ్స్ కాలమిస్ట్ జాన్ ఫైనర్ ఈ తెంపరి నిర్ణయాల తాలూకూ ఆర్థిక భారంపై వివరణాత్మక విశ్లేషణ ఒకటి చేశారు. దాని ప్రకారం ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధం కారణంగా అమెరికాలో ఇప్పటికే పెట్రోలు, ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. పెట్రోలు, డీజిల్ ధరలు సుమారు 15 శాతం వరకూ పెరగ్గా, యూరియా ధర ఏకంగా యాభై శాతం ఎక్కువైంది. డీఏపీ కోసం 27 శాతం ఎక్కువ ఖర్చు పెట్టాల్సి వస్తోంది. ఈ పెంపు కాస్తా అమెరికన్లపై ఇప్పటికే సుమారు 13,200 కోట్ల డాలర్ల ఆర్థిక భారం మోపిందని అంచనా.

తగ్గిన పర్యాటకులు, విద్యార్థులు...

కఠిన వీసా నిబంధనలు అమలు చేయడం, యుద్ధభయం వంటి కారణాలతో అమెరికాకు వస్తున్న పర్యాటకుల సంఖ్య గణనీయంగా తగ్గింది. 2024తో పోలిస్తే 2025లో అమెరికాకు వచ్చిన పర్యాటకుల సంఖ్య సుమారు 40 లక్షలు తక్కువ. ఫలితంగా ఆర్థిక వ్యవస్థకు 800 కోట్ల డాలర్ల నష్టం జరిగిందని లెక్కలేస్తున్నారు. వీసాల విషయంలో తీసుకొస్తున్న మార్పుల కారణంగా భారత్‌తోపాటు అనేక ఇతర దేశాల విద్యార్థులు అమెరికాకు కాకుండా ఇతర యూరోపియన్ దేశాలకు మళ్లుతూండటం గమనార్హం. ఫలితంగా అమెరికన్ విశ్వవిద్యాలయాల్లో చేరే విద్యార్థులు 2024తో పోలిస్తే 2025లో 17 శాతం తక్కువైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. 2026కు సంబంధించిన పూర్తి వివరాలు లభ్యం కాలేదు కానీ ఈ ఏడాది తగ్గుదల సుమారు 10 శాతం వరకూ ఉండవచ్చునని అంచనా. ఫలితంగా ఏటా కనీసం వంద కోట్ల డాలర్ల నష్టం ఉండొచ్చని తెలుస్తోంది.

### యూరప్‌తో మిలటరీ సంబంధాలు

రష్యా ఉక్రెయిన్ యుద్ధ సమయంలోనే అమెరికా, నాటోల మధ్య విపరీతమైన అభిప్రాయభేదాలు బహిర్గతమయ్యాయి. ట్రంప్ ఒంటెత్తు పోకడను పలు దేశాలు బహిరంగంగానే విమర్శించాయి. దీని ఫలితం సుస్పష్టం. 2025లో యూరోపియన్ దేశాలు మిలటరీపై పెట్టిన ఖర్చులు 14 శాతం వరకూ అంటే సుమారు 86,400 కోట్ల డాలర్లకు చేరినా అమెరికా కంపెనీల నుంచి చేసిన కొనుగోళ్లు సగానికి తగ్గడం గమనార్హం. ఇదే సమయంలో అమెరికా పొరుగున ఉన్న కెనడా 15,000 కోట్ల డాలర్లతో యూరోపియన్ డిఫెన్స్ ఫండ్‌లోకి చేరిపోయింది.

చైనాతో తన సంబంధాలను సుదృఢం చేసుకునే దిశగా అడుగులేస్తోంది. ఆసియా దేశాల్లో జపాన్ తన మిలటరీ సామర్థ్యాన్ని పదును పెట్టుకుంటోంది. ఇందులో అమెరికా కంపెనీల స్థానంలో దక్షిణ కొరియా కంపెనీలు ముందంజలో ఉన్నాయి. భారత్ కూడా ఏఐ వంటి కీలక టెక్నాలజీల విషయంలో దేశీ కంపెనీలు లేదంటే చైనీస్ కంపెనీల్లో మెరుగైన వాటిని వెతుక్కుంటున్నట్లు సమాచారం. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు అమెరికాకు దూరంగా జరుగుతున్నట్లు, ఇందుకు ట్రంప్ తీరు, అమెరికా ప్రభుత్వంలో పెరిగిన అవినీతి, వాణిజ్య వైరాలు, కృత్రిమ మేధ విషయంలో అస్పష్ట వైఖరి, విధానాలు కారణమని కాలమిస్ట్ ఫైనర్ విశ్లేషించారు.

# ముద్రగడ ఇకలేరు...



ఈకబురు, హైదరాబాద్ : సీనియర్ నేత, కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం (73) మంగళవారం హైదరాబాద్ లో మృతి చెందారు. . గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ , హైదరాబాద్‌లోని సింధు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. . శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఆయన కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మరణవార్తతో ఆయన అనుచరుల్లో తీవ్ర విషాదం నెలకొంది. తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడిలో 1953, జనవరి 22న జన్మించిన ముద్రగడ పద్మనాభం, కాపు సామాజిక వర్గ రిజర్వేషన్ల కోసం సాగించిన ఉద్యమాలతో రాష్ట్రవ్యాప్తంగా బలమైన నేతగా గుర్తింపు పొందారు. తన రాజకీయ జీవితంలో అనేక పార్టీలలో పనిచేసిన ఆయన, ఇటీవలి కాలంలో వైసీపీలో చేరి, ఆ పార్టీలోనే కొనసాగు తున్నారు..

1977లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1978లో జనతా పార్టీ తరఫున తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ సమయంలో ప్రత్తిపాడు నుంచి గెలిచారు. అనంతరం 1982లో తెలుగుదేశం పార్టీలో చేరి 1983, 1985, 1989 ఎన్నికల్లో వరుసగా గెలుపొందారు. ఎన్టీఆర్ మంత్రివర్గంలో మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత టీడీపీతో విభేదించి ప్రజా రక్షణ సమితి, తెలుగునాడు పేర్లతో సొంత పార్టీలు స్థాపించారు. 1999లో కాకినాడ నుంచి ఎంపీగా కూడా విజయం సాధించారు. రాజకీయ నాయకుడిగా కంటే కాపు ఉద్యమ నేతగా ముద్రగడ పద్మనాభం రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందారు.. కాపులకు రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో ఆయన అనేక పోరాటాలు, దీక్షలు చేపట్టారు. ముఖ్యంగా, 2016లో తునిలో ఆయన ఆధ్వర్యంలో జరిగిన 'కాపు ఐక్య గర్జన' సభ, తదనంతర పరిణామాలు అప్పట్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టించాయి.

2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఆయన రాజకీయ వైఖరి రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. పిఠాపురం నియోజకవర్గంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను ఓడిస్తానని సవాల్ విసిరారు. ఆ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ ఘన విజయం సాధించడంతో, తాను ఇచ్చిన మాటకు కట్టుబడి ముద్రగడ తన పేరును 'ముద్రగడ పద్మనాభరెడ్డి'గా గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అధికారికంగా మార్చుకున్నారు.

గత ఏడాది కాలంగా వయసు రీత్యా పలు ఆరోగ్య సమస్యలతో ఆయన తరచూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. ముద్రగడకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.


# 24/7 అందుబాటులో కోర్టులు!

ఈకబురు, /దిల్లీ: సాధారణ పని వేళల తర్వాత కూడా సామాన్య ప్రజలు న్యాయస్థానాలను ఆశ్రయించడానికి వీలుకల్పించేలా ప్రామాణిక నిబంధనలు రూపొందించాలంటూ దాఖలైన పిటిషన్‌ను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. అక్రమ నిర్బంధాలు, అర్ధరాత్రుల్లో కూల్చివేతలు, జీవించే హక్కుకు భంగం కలిగించే సందర్భాల్లో పౌరులు పిటిషన్లు దాఖలు చేయడానికి నిరంతరం కోర్టులు అందుబాటులో ఉండాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. దీనిపై అన్ని రాష్ట్రాల హైకోర్టులకు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. అత్యవసరం కాని కేసులతో దీనిని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని మంగళవారం విచారణ సందర్భంగా ధర్మాసనం అభిప్రాయపడింది.

ఇన్‌ఫ్లుయెన్సర్ల దుష్ప్రవర్తనపై ఆగ్రహం


దివ్యాంగుల మనసు నొప్పించేలా జోకులు వేసిన వ్యవహారానికి సంబంధించిన కేసులో కమెడియన్ సమయ్ రైనా, యూట్యూబర్లు రణవీర్ అలహాబాదియా, ఆశీష్ చంచ్లానీ తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అబద్ధాలు చెప్పి న్యాయవ్యవస్థను అవహేళన చేశారని మండిపడింది. వారి షోలకు దివ్యాంగులను ఆహ్వానించి, వాటితో వచ్చే నిధులను బాధితుల చికిత్సకు అందజేయాలన్న ఆదేశాలను ఉల్లంఘించినందుకు ఒక్కొక్కరికి రూ.3లక్షల జరిమానా విధించింది.

సామాజిక మాధ్యమ ఇన్‌ఫ్లుయెన్సర్లు...సమయ్ రైనా, రణ్‌వీర్ అలహాబాదియాతో పాటు మరి కొందరు అభ్యంతరకర వ్యాఖ్యలతో దివ్యాంగుల మనసు బాధించేలా జోకులు వేశారన్న ఎస్‌ఎంఏ క్యూర్ ఫౌండేషన్ పిటిషన్‌పై మంగళవారం విచారణను కొనసాగించింది. ''ఇది పూర్తిగా అహంకారమే. ఇందుకు వారికి శిక్ష పడాల్సిందే'' అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వి.మోహన ధర్మాసనం స్పష్టం చేసింది.



# "ఫ్యాబ్లో డ్రైవ్ ఇన్ "పై చర్యలకు భయమెందుకు..

- అనుమతి లేని అక్రమ షెడ్డులో డ్రైవ్ ఇన్
- రెండు నోటీసులిచ్చి చేతులు దులుపుకున్న అధికారులు
- అధికారుల అండతో అక్రమ నిర్మాణంలో ప్రారంభమైన డ్రైవ్ ఇన్




అక్రమ షెడ్డులో ప్రారంభమైన ఫ్యాబ్లో డ్రైవ్ ఇన్


CYBERABAD MUNICIPAL CORPORATION
SHOW CAUSE NOTICE

సిఎంసి అధికారులు ఏప్రిల్ 25వ తేదీన జారీ చేసిన మొదటి నోటీసు




అక్రమ షెడ్డులో ప్రారంభమైన ఫ్యాబ్లో డ్రైవ్ ఇన్


CYBERABAD MUNICIPAL CORPORATION

జూన్ 1వ తేదీన అధికారులు ఇచ్చిన రెండవ నోటీసు

ఈకబురు, శేరిలింగంపల్లి : పేరుగొప్ప సైబరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ అధికారుల తీరు చెప్పేది ఒకటి... చేసేది మరొకటి అన్న తీరుగా ఉంది. వివాదాస్పద లే ఔట్ లో అనుమతి లేకుండా చేపట్టిన అక్రమ నిర్మాణానికి అధికారులు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకోవడం ప్రశ్నార్థకంగా మారింది. నిర్మాణ దశలో అక్రమ నిర్మాణానికి నోటీసులు జారీ చేసిన అధికారులు అనంతరం పట్టించుకోక పోవడంతో ప్రస్తుతం నిర్వాహకులు ఫ్యాబ్లో డ్రైవ్ ఇన్ ను ప్రారంభించారు. ఖాజాగూడ లో వివాదాస్పద లే ఔట్ లో వెలిసిన ఫ్యాబ్లో డ్రైవ్ ఇన్ అక్రమ నిర్మాణం వ్యవహారంలో నిర్మాణదారులతో అధికారులు లాలూచీ పడడమా.. లేక బడాబాబుల ఒత్తిడితో చర్యలు తీసుకోలేదా అనే విషయం తేలాల్సి ఉంది.

శేరిలింగంపల్లి మండల పరిధిలోని ఖాజాగూడ సర్వేనెంబర్ 26 లో గల జన చైతన్య లే అవుట్ పై గత కొన్నేళ్లుగా కోర్టులో వివాదం కొనసాగుతుంది. వివాదం కారణంగా ఈ లేఔట్ లో నిర్మాణాలకు మున్సిపల్ అధికారులు అనుమతి ఇవ్వడం లేదు. దీంతో కొందరు నిర్మాణదారులు అక్రమంగా షెడ్ల నిర్మాణం చేపడుతూ చార్జింగ్ స్టేషన్లు, వాణిజ్య సముదాయాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇదే తరహాలో ఫ్యాబ్లో డ్రైవ్ ఇన్ కోసం గత కొన్ని రోజుల క్రితం ఈ లే ఔట్ లో భారీ అక్రమ షెడ్ నిర్మాణం ప్రారంభించారు. దీనిపై ఫిర్యాదు అందుకున్న సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఏప్రిల్ 25వ తేదీన మొదటి నోటీసు జారీ చేసి పనులు నిలిపివేయించారు. కానీ నిర్మాణదారుడు అధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా పనులు తిరిగి కొనసాగించడంతో టౌన్ ప్లానింగ్ అధికారులు మరోసారి జూన్ 1వ తేదీన రెండవ నోటీసు జారీ చేశారు.

ముడుపులా... పైరవీలా..?

కాగా వివాదాస్పద లే అవుట్ లో ఎటువంటి అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణానికి రెండు నోటీసులు జారీ చేసిన మున్సిపల్ అధికారులు అనంతరం అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో నిర్మాణదారుడు నిర్మాణం పూర్తి చేసి పెద్దఎత్తున ఫ్యాబ్లో డ్రైవ్ ఇన్ ను ప్రారంభించాడు. టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణం మీద చర్యలు తీసుకోకపోవడం, పనులు నిలిపివేయకపోవడంతో ప్రస్తుతం సదరు అక్రమ నిర్మాణంలో ఫ్యాబ్లో డ్రైవ్ ఇన్ పెద్దఎత్తున వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తోంది. రెండు నోటీసులు ఇచ్చి నిర్మాణదారుడిని భయపెట్టి భారీగా ముడుపులు పుచ్చుకున్న కారణంగానే అధికారులు ఫ్యాబ్లో డ్రైవ్ ఇన్ అక్రమ నిర్మాణం మీద చర్యలు తీసుకోలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఈ డ్రైవ్ ఇన్ ప్రభుత్వంలో ఉన్న ఓ ముఖ్య నాయకుడి బంధువుదని తెలుస్తుండగా, సదరు నాయకుడి పైరవీ, ముడుపులు ముట్టజెప్పిన కారణంగానే టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకుండా వదిలిపెట్టారని స్థానికులు వాపోతున్నారు. నిబంధనల ప్రకారం రెండవ నోటీసు అనంతరం నిర్మాణదారుడు పనులు కొనసాగిస్తే వెంటనే మూడవ నోటీసు ఇచ్చి సదరు అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలి. కానీ అక్రమ నిర్మాణం పూర్తవుతున్నా.. అధికారులు చేతులు ముడుచుకొని కూర్చోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్య నాయకుడి ఒత్తిడి

# సర్ వివరాల నమోదులో నిర్లక్ష్యం వద్దు : రాగం హరిశంకర్ యాదవ్

### నల్లగండ్ల డివిజన్ లో ఓటర్లకు అవగాహన





ఓటర్లతో కలిసి ఫారాలను ఎన్యుమరేషన్ సిబ్బందికి అందజేస్తున్న హరిశంకర్ యాదవ్

ఈకబురు, శేరిలింగంపల్లి : కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ కార్యక్రమంపై నిర్లక్ష్యం తగదని, అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలతో కూడిన దరఖాస్తులను గడువులోపు అధికారులకు అందజేయాలని నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రాగం హరిశంకర్ యాదవ్ సూచించారు. నల్లగండ్ల డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ తదితర ప్రాంతాల్లో సర్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం బీఎల్‌ఓలతో కలిసి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. అక్కడికక్కడే ప్రజలతో ఎన్యూమరేషన్ ఫారాలను పూరింపజేసి, అవసరమైన వివరాలను నమోదు చేయించారు. అనంతరం బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలతో కలిసి ఓటర్లు పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను పరిశీలించి, అవసరమైన వివరాలను ధృవీకరించడంతో పాటు పూర్తి చేసిన ఫారాలను సంబంధిత అధికారులకు తిరిగి సమర్పించారు. ఈ సందర్భంగా రాగం హరి శంకర్ యాదవ్ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమం అర్హుడైన ప్రతి ఓటరుకు అత్యంత ముఖ్యమైన ప్రక్రియ అని తెలిపారు. ప్రతి ఓటరు తమకు అందిన ఎన్యూమరేషన్ ఫారాన్ని నింపి, నిర్ణీత గడువులోపు తమ పరిధి బీ ఎల్ ఓ లకు అందజేయాలని కోరారు. అలాగే ఫారాలను అందుకున్న వెంటనే సిబ్బంది సహకారంతో అక్కడికక్కడే పూరించడం ద్వారా ప్రక్రియను సులభతరం చేసుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, తమ ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ అధ్యక్షుడు రామచంద్రయ్య యాదవ్, మల్లేష్ ముదిరాజ్, సుందర్, నరేష్, గణేష్, అఖిల్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత



కేంద్ర మంత్రి సురేష్ గోపి తో కలిసి మొక్కలు నాటుతున్న గంగాధర్ రెడ్డి




చిత్రలేఖనం పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**

**కేంద్ర మంత్రి సురేష్ గోపితో కలిసి "స్వచ్ఛత పక్వాడ" లో పాల్గొన్న గంగాధర్ రెడ్డి**

ఈకబురు, శేరిలింగంపల్లి : పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా దేశవ్యాప్తంగా 15 రోజుల పాటు నిర్వహిస్తున్న స్వచ్ఛత పక్వాడ ప్రత్యేక పారిశుధ్య, పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డిలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో తెలంగాణ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర పెట్రోలియం, సహజ వాయు, పర్యాటక శాఖ సహాయ మంత్రి, ప్రముఖ సినీ నటుడు సురేష్ గోపి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేంద్రమంత్రి సురేష్ గోపి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ లతో కలిసి గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా 'మా కే నామ్ ఏక్ పేడ్' కార్యక్రమంలో భాగంగా అతిథులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సందేశమిచ్చారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, పచ్చదనం తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అనంతరం గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన "ఏక్ పేడ్ మా కే నామ్" పిలుపు దేశవ్యాప్తంగా పర్యావరణ చైతన్యాన్ని పెంపొందిస్తోందని అన్నారు. తల్లి గౌరవార్థం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించడం ద్వారా ప్రకృతికి మన వంతు సేవ చేయాలని సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అడుగంటుతున్న జలాశయాలు

ఈకబురు, /న్యూఢిల్లీ: ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా తెలంగాణలోని ప్రధాన జలాశయాలు అడుగంటుతున్నాయి. ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం, వరద ప్రవాహం లేకపోవడంతో ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు ప్రమాదకర స్థాయికి పడిపోతున్నాయి. కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) జూలై 9 నాటి వివరాలతో విడుదల చేసిన తాజా వారపు బులెటిన్ ప్రకారం దక్షిణాది రాష్ట్రాలన్నింటిలోనూ తెలంగాణ పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా మారింది. రాష్ట్రంలోని ఎనిమిది ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు మొత్తం సామర్థ్యంలో కేవలం 12.92 శాతానికి పరిమితమయ్యాయి.

సాగు, తాగునీటి అవసరాలపై ఈ గణాంకాలు తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్నాయి. రాష్ట్రంలోని ఎనిమిది ప్రధాన జలాశయాల మొత్తం నిల్వ సామర్థ్యానికిగాను ప్రస్తుతం కేవలం 1.261 బీసీఎం (బిలియన్ క్యూబిక్ మీటర్ల) నీరు మాత్రమే అందుబాటులో ఉంది. గతేడాది ఇదే సమయానికి రాష్ట్రంలో 30.31 శాతం నిల్వలుండగా, పదేళ్ల సాధారణ సగటు 19.26 శాతంగా నమోదయ్యేది. గతేడాదితో పోలిస్తే ప్రస్తుతం ఏకంగా 33 శాతం మేర నీటి తగ్గుదల రికార్డయింది.

కీలక ప్రాజెక్టుల వారీగా నీటి లభ్యతను పరిశీలిస్తే నాగార్జునసాగర్‌లో పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. అక్కడ నిల్వ కేవలం 3.62 శాతానికి పడిపోయింది. సింగూర్‌లో 15.56 శాతం, శ్రీరాంసాగర్‌లో 18.80 శాతం చొప్పున నీరు మాత్రమే అందుబాటులో ఉంది. కడెం ప్రాజెక్టు సాధారణ నిల్వలో కేవలం 21.85 శాతంతో తీవ్ర నీటి లోటును ఎదుర్కొంటోంది. లోయర్ మానేర్‌లో 26.02 శాతం, జూరాలలో 33.33 శాతం నీరు మాత్రమే నిల్వ ఉంది.

# ఏఐని నమ్ముకుంటే ఇంజినీరింగ్ నైపుణ్యాలకు దెబ్బ



**నాస్కామ్ హెచ్చరిక**

**న్యూఢిల్లీ:**
ప్రాథమిక ఇంజినీరింగ్ నైపుణ్యాలను పెంపొందించడంలో పరిశ్రమ, విద్యా సంస్థలు గనుక విఫలమైతే భారత్‌లో సాంకేతిక నిపుణులు ఏఐని రూపొందించే వారిగా కాకుండా, ఏఐపై ఆధారపడిన ఉద్యోగులుగా మారిపోయే ప్రమాదం ఉందని ఐటీ పరిశ్రమ సంఘం నాస్కామ్ హెచ్చరించింది. దేశంలో కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న టెకీల్లో 90 శాతం మందికి పైగా ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ని వాడుకుంటున్నారని.. అయితే, సాధారణ కోడింగ్ పనులను తగ్గించుకోవడం వల్ల ప్రాథమిక సాంకేతిక నైపుణ్యాలు పడిపోతే మొదటికే మోసం వస్తుందని పేర్కొంది.

'భారత్‌లో ఏఐ-నేటివ్ టాలెంట్ పరిస్థితి' పేరుతో మంగళవారం విడుదల చేసిన అధ్యయన నివేదిక మొదటి ఎడిషన్‌లో నాస్కామ్ ఈ అంశాలను వెల్లడించింది. ఇంజినీరింగ్ చివరి సంవత్సరంలో ఉన్న విద్యార్థులతో సహా మూడేళ్ల వరకు అనుభవం ఉన్న ప్రారంభ స్థాయి టెక్నాలజీ ప్రొఫెషనల్స్‌లో ఏఐ సామర్థ్యాలను అంచనా వేసేందుకు నిర్మాణాత్మక పరిశ్రమ ప్రామాణికతను ఇది అందిస్తుంది. 'ఏఐ-నేటివ్ టెక్నాలజీ ప్రతిభకు గ్లోబల్ హబ్‌గా ఆవిర్భవించే వినూత్న అవకాశం భారత్ ముందుంది.

ఏఐ నైపుణ్యాలను విస్తరించడం, ఏఐ రూపకల్పన ఒకటి కాదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. భారత్‌లో ఏఐని అభివృద్ధి చేసే ఉద్యోగులకు బదులు ఏఐపై ఆధారపడే వారిని తయారు చేసే ప్రమాదం పొంచి ఉంది. విద్యా సంస్థలు మౌలిక అంశాలను బలోపేతం చేయాలి. అలాగే ఏఐ వాడకం ద్వారా రోజువారీ కోడింగ్ పనులను తగ్గించుకోవడం వల్ల ప్రాథమిక ఇంజినీరింగ్ నైపుణ్యాలు పడిపోకుండా ఉండేలా పరిశ్రమ కూడా ఆన్‌బోర్డింగ్, మెంటార్□□ప్‌లను మెరుగుపరుచుకోవాలి' అని నాస్కామ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ సంగీతా గుప్తా అభిప్రాయపడ్డారు.

**నివేదికలో ముఖ్యాంశాలివీ...**

- భారత్‌లోని యువ ఉద్యోగుల్లో మూడింట రెండొంతుల మందిలో 'ఏఐ నైపుణ్యం' ఉంది, కేవలం 23 శాతం మంది మాత్రమే 'ఏఐ-నేటివ్' అర్హతను కలిగి ఉన్నారు.
- అయితే, ఇంజినీరింగ్ నైపుణ్యం, సాంకేతిక మూలాలను బలోపేతం చేయడం ద్వారా ఈ ప్రతిభావంతుల సంఖ్యను గణనీయంగా పెంచుకోవచ్చు.
- ఉత్పాదకతను మెరుగుపరచడం, వేగంగా నేర్చుకోవడంలో ఏఐ చాలా బాగా ఉపయోగపడుతోంది, అయితే, జూనియర్ ఇంజినీర్లు తమ ప్రాథమిక పరిజ్ఞానాన్ని పెంచుకునే సాధారణ పనులు సైతం ఏఐ వల్ల ఆటోమేట్ అవుతున్నాయి.
- దీంతో గతంలో ప్రత్యక్ష అనుభవం ద్వారా నేర్చుకున్న స్వతంత్ర నిర్ణయాధికారం, సమన్వయ నైపుణ్యాలను ఇంజినీర్లు అభివృద్ధి చేసుకునేందుకు కంపెనీలు, విద్యా సంస్థలు ఉద్దేశపూర్వకంగా అవకాశాలను తిరిగి సృష్టించాల్సి వస్తుంది.
- ఈ మార్పు జరగాలంటే సుదీర్ఘ కాలంగా పాటిస్తున్న నిర్వహణ విధానాల విషయంలో ఐటీ పరిశ్రమ పునారాలోచించుకోవాల్సి ఉంటుంది.
- నియామకాల మదింపు కోసం ప్రాథమిక కోడింగ్ పరిజ్ఞానం నుంచి సమగ్రమైన ఏఐ-నేటివ్ సామర్థ్యాలను అంచనా వేసే దిశగా మారాలి.



## టోకు ద్రవ్యోల్బణం అప్

న్యూఢిల్లీ: ఖనిజాలు, ఆహార ఉత్పత్తుల ధరలు గణనీయంగా పెరగడంతో జూన్‌లో టోకు ధరల ఆధారిత సూచీ (డబ్ల్యూపీఐ) ద్రవ్యోల్బణం 9.87%గా నమోదైంది. మే నెలలో ఇది 9.68%. 2022-23 బేస్ ఇయర్‌గా తాజా గణాంకాలను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ విడుదల చేసింది. మే నెలలో 3.60%గా ఉన్న ఆహార ద్రవ్యోల్బణం.. వర్షాభావ పరిస్థితుల కారణంగా జూన్‌లో 5.49%కి పెరిగింది. మినరల్ ఆయిల్స్, ఆహార ఉత్పత్తులు, లోహాలు, వివిధ రసాయనాల ఉత్పత్తులు జూన్‌లో డబ్ల్యూపీఐ ద్రవ్యోల్బణం ఎగియడానికి కారణమని వాణిజ్య, పరిశ్రమల శాఖ వివరించింది. అంతర్జాతీయంగా కమోడిటీలు, క్రూడ్ రేట్లు జూన్‌లో కాస్త నెమ్మదించడం వల్ల ఇంధన, విద్యుత్ ద్రవ్యోల్బణం తగ్గినట్లు బార్‌క్లేస్ రిపోర్ట్‌లో పేర్కొంది. అయితే, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మళ్లీ పెరుగుతుండటంతో రాబోయే రోజుల్లో ద్రవ్యోల్బణ గణాంకాలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు వివరించింది.

## డస్టర్ అడ్వెంచర్ ఎడిషన్ లాంచ్: ధర ఎంతంటే?

రెనాల్ట్ ఇండియా.. డస్టర్ అడ్వెంచర్ ఎడిషన్ పేరుతో స్పెషల్ ఎడిషన్‌ను లాంచ్ చేసింది. దీని ఎక్స్ షోరూమ్ ధర రూ.12.99 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. ఇది స్టాండర్డ్ టెక్నో వేరియంట్ కంటే మెరుగ్గా ఉంటుందని తెలుస్తోంది. ప్రత్యేకమైన కాస్మెటిక్ అప్డేట్స్ కూడా పొందుతుంది.

డస్టర్ అడ్వెంచర్ ఎడిషన్ మూడు వేరియంట్లలో లభిస్తుంది. అవి 1.0 టర్బో పెట్రోల్ మాన్యువల్ (రూ. 12.99 లక్షలు), 1.3 టర్బో పెట్రోల్ మాన్యువల్ (రూ.13.99 లక్షలు), 1.3 టర్బో పెట్రోల్ ఆటోమేటిక్ (రూ. 15.39 లక్షలు).

డస్టర్ అడ్వెంచర్ ఎడిషన్ సాధారణ డస్టర్ మాదిరిగా అదే ఫీచర్స్ కలిగి ఉంటుంది. అంతే కాకుండా ఇందులో ఫుల్ ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్‌లు, పనోరమిక్ సన్‌రూఫ్, పవర్డ్ టెయిల్‌గేట్, డ్యూయల్ జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, కనెక్టెడ్ కార్ టెక్నాలజీ, 10.1 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 17 అంగుళాల అల్లాయ్ వీల్స్ కూడా ఉంటాయి.

మెకానికల్‌గా.. ఈ స్పెషల్ ఎడిషన్ మూడు పవర్‌ట్రెయిన్ ఆప్షన్‌లతో అందుబాటులో ఉంది. స్టాండర్డ్ మోడల్‌తో పోలిస్తే ఇంజిన్ లేదా ట్రాన్స్‌మిషన్ స్పెసిఫికేషన్‌లలో ఎలాంటి మార్పులు లేదు. కాబట్టి కొనుగోలుదారులు 1.0 లీటర్ టర్బో పెట్రోల్ మాన్యువల్, లేదా 1.3లీటర్ టర్బో పెట్రోల్ వంటివి కొనుగోలు చేయవచ్చు.








## 1600 నెంబర్లను బ్లాక్ చేయొద్దు.. ట్రాయ్ కీలక ఆదేశాలు

నియంత్రిత సంస్థలు, ప్రభుత్వం నుంచి ప్రజలకు సమాచారాన్ని చేరవేసేందుకు ఉద్దేశించిన 1600 నంబర్ సిరీస్ నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌ని ఏ యాప్ కూడా బ్లాక్ చేయడానికి వీల్లేదని టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ స్పష్టం చేసింది. అలాగే 140 నంబర్ సిరీస్‌తో వచ్చే ప్రమోషనల్ కాల్స్‌ని తమ నిర్వహణలోని డీఎన్‌డీ రిజిస్ట్రీ తప్ప ఇతరత్రా ఏ యాప్ కూడా బ్లాక్ చేయడానికి లేదని వివరణ ఇచ్చింది. నిర్దిష్ట సిరీస్‌ల నుంచి వచ్చే కాల్స్‌ని ట్రూకాలర్ యాప్ స్పామ్ కింద లేబులింగ్ చేస్తున్న నేపథ్యంలో ట్రాయ్ వివరణ ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, 1600, 140 నంబర్ సిరీస్‌లు దుర్వినియోగమవుతున్నాయంటూ 5.25 లక్షల మంది పైగా యూజర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో వాటిని ట్యాగ్ చేయడం తప్పెలా అవుతుందని ట్రూకాలర్ సీఈవో రిషిత్ ఝున్‌ఝున్‌వాలా తెలిపారు. ఈ రెండు సిరీస్‌లలో రోజూ 5.1 కోట్లకు పైగా కాల్స్‌కి యూజర్లు అసలు స్పందించడం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ట్రూకాలర్ యూజర్లు ప్రతి రోజూ 140 సిరీస్ నుంచి వచ్చే 4 లక్షల కాల్స్‌ని, 1600 సిరీస్‌కి చెందిన 1.25 లక్షల కాల్స్‌ని బ్లాక్ చేస్తున్నట్లు వివరించారు.

## వెట్టి చాకిరీ కార్మికులు తయారు చేసే వస్తువులపై భారత్‌లో నిషేధం!

దిల్లీ: వెట్టిచాకిరీ చేసే కార్మికులు తయారు చేసే ఉత్పత్తులు, వస్తువుల దిగుమతులపై భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. ఫారిన్ ట్రేడ్ పాలసీని (FTP) సవరిస్తూ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (DGFT) నోటిఫికేషన్ జారీ చేసింది. ఎప్పటికప్పుడు ఈ ఉత్పత్తులపై విచారణ జరిపి ప్రభుత్వం నిషేధం విధించేందుకు ఈ సవరణ వీలుకల్పిస్తుంది. దీనిపై అధికారిక గెజిట్ వెలువడిన నెల రోజుల తర్వాత కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. అంతర్జాతీయ కార్మిక చట్టాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఈ మార్పు చేసింది. వెట్టిచాకిరీలో ఉన్న కార్మికులు తయారుచేసిన వస్తువులను తమకు ఎగుమతి చేయడం, అదనపు పారిశ్రామిక సామర్థ్యానికి సంబంధించిన ఆందోళనలపై ఈ ఏడాది మార్చి 11, 12 తేదీల్లో రెండు విచారణలను అమెరికా వాణిజ్య ప్రతినిధి బృందం ప్రారంభించింది. ఈ జాబితాలో భారత్ కూడా ఉంది. దీంతో తన వాణిజ్య భాగస్వాములపై అదనపు సుంకం విధించాలని అమెరికా ప్రతిపాదించింది. బలవంతపు చాకిరీ నిర్మూలనకు తమ వాణిజ్య భాగస్వాములు చర్యలు తీసుకుంటున్నాయనా లేదా అనే అంశంపై అమెరికా ప్రస్తుతం దర్యాప్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ నుంచి ఈ నిర్ణయం వెలువడింది. బలవంతపు చాకిరీ ద్వారా తయారు చేసిన ఉత్పత్తులను దిగుమతి అవుతున్నట్లు కేంద్రం దృష్టికొస్తే.. దానిపై విచారణ జరిపి ఎప్పటికప్పుడు వాటిపై నిషేధం విధిస్తూ వేర్వేరు నోటిఫికేషన్లు జారీ చేస్తుంది.





## తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..

పెళ్లిళ్లు, శుభకార్యాలు అనగానే ముందుగా గుర్తొచ్చేది బంగారమే. అంతగా మన సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడిపోయింది ఈ లోహం. అంతేకాదు.. పెట్టుబడికి పెట్టాలనుకునే వారికి పసిడి మంచి సాధనం. పసిడితో పాటు వెండికీ మంచి గిరాకీనే ఉంది. అందుకే వీటి ధరలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. మరి తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖ నగరాల్లో వాటి ధరలు (Gold Silver Rate Today) ఎలా ఉన్నాయో చూడండి..

**బంగారం గురించి..**

బంగారం స్వచ్ఛతను క్యారట్లల్లో కొలుస్తారు. క్యారట్ల వాల్యూ పెరిగే కొద్దీ బంగారం స్వచ్ఛత, ధర పెరుగుతాయి. మేలిమి బంగారాన్ని 24 క్యారట్లుగా (24 carat Gold ) చెబుతారు. అంటే ఇది 99.9 స్వచ్ఛమైన బంగారమన్నమాట. ఇది కాయిన్స్ (Gold Coins), బార్స్, బిస్కెట్ల రూపంలో మాత్రమే దొరుకుతుంది.

నగల తయారీకి 22 క్యారట్ల స్వచ్ఛతతో కూడిన బంగారాన్ని వినియోగిస్తారు. ఇందులో ఇతర లోహాలు కలుపుతారు. బంగారంతో చేయించుకునే ఆభరణాలన్నీ 22 క్యారెట్లు/916 స్వచ్ఛతతో ఉంటాయి. ఈ ధర కోసం మేలిమి బంగారం ధరను 91.6 శాతంతో గుణిస్తే సరిపోతుంది.

బంగారం, వెండి వంటి విలువైన లోహాల ధరలు అంతర్జాతీయ విపణికి అనుగుణంగానే ఉంటాయి. అక్కడ పెరిగితే ఇక్కడా పెరుగుతుంది. తగ్గినా అంతే. మన దేశం బంగారం కోసం దాదాపుగా దిగుమతులపైనే ఆధారపడినందున డాలర్ మారకపు విలువ కూడా దేశీయంగా పుత్తడి ధరలపై ప్రభావం చూపుతుంది. కొన్ని దుకాణాలు, ప్రాంతాల్లో పన్నులు, సుంకాలు ముందుగా కలపకుండా లోహాల ధరలను ప్రకటిస్తుంటాయి. దీనివల్ల ధర తక్కువగా కనపడుతుంది. ఆభరణం నచ్చి, బిల్లు వేయమన్నప్పుడు, పన్నులు/సుంకాలు కలిపితే.. ఏ ప్రాంతంలో అయినా బంగారానికి ఒకటే ధర అవుతుంది. ఆభరణం తయారీ, తరుగు ఛార్జీల్లో మాత్రం ప్రతి దుకాణానికీ తేడా ఉంటుంది. కొంతమంది వ్యాపారులు బిల్లు లేకుండా విక్రయిస్తాం.. అప్పుడు 3 శాతం జీఎస్‌టీ కట్టాల్సిన అవసరం ఉండదని చెబుతుంటారు. అయితే బిల్లు లేకుండా కొంటే కొన్ని చిక్కులు ఎదుర్కోవాలి. బంగారం నాణ్యత సరిగా లేకుంటే భారీగా నష్టపోవాల్సి వస్తుంది. ఆభరణం మరమ్మతులకూ బాధ్యత వహించరు. కాబట్టి బంగారం కొనేటప్పుడు బిల్లు ముఖ్యం.

# కొత్త లోకం



### మైథాలజీ సినిమాలు చేస్తున్న స్టార్ హీరోలు

భారతీయ పురాణాలు, ఇతిహాసాల నేపథ్యంలో ఇప్పటికే సిల్వర్ స్క్రీన్‌పై ఎన్నో సినిమాలు వచ్చాయి. భవిష్యత్‌లోనూ వస్తాయి. కానీ పురాణాలతో కూడిన ఈ కథలను దర్శకులు సిల్వర్ స్క్రీన్‌పై ఆడియన్స్‌కు ఎంత అద్భుతంగా చూపించారు? కథలను వారికి అర్థమయ్యేలా ఎలాంటి స్క్రీన్‌ప్లేతో చెప్పారు? అన్నది ముఖ్యం. ఈ తరహా చిత్రాలను పర్ఫెక్ట్‌గా తెరకెక్కిస్తే సూపర్ హిట్ ఖాయం. ప్రస్తుతం పురాణాలు, ఇతిహాసాల స్ఫూర్తితో కొన్ని మైథాలజీ అంశాలతో కూడిన సినిమాలు సిద్ధం వుతున్నాయి. ఈ సినిమాల కోసం దర్శకులు సరికొత్త లోకాలను సృష్టిస్తున్నారు. ఈ సినిమాలపై మీరూ ఓ లుక్ వేయండి.

శ్రీరాముడు

సిల్వర్ స్క్రీన్‌పై శ్రీరాముడిగా మహేశ్‌బాబు కనిపించనున్నారు. మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న అడ్వెంచరస్ టైమ్ ట్రావెల్ అండ్ మైథలాజికల్ యాక్షన్ డ్రామా 'వారణాసి'. ఈ చిత్రంలో రుద్ర, శ్రీరాముడు.. ఇలా రెండు పాత్రల్లో ద్విపాత్రాభినయం చేస్తున్నారు మహేశ్‌బాబు. ఇప్పటి వరకు మహేశ్‌బాబు సిల్వర్ స్క్రీన్‌పై పూర్తి స్థాయిలో శ్రీరాముడు గెటప్‌లో కనిపించింది లేదు. 'వారణాసి' సినిమా కోసం శ్రీరాముడిగా మహేశ్‌బాబు మేకోవర్ అయ్యారు. ఈ చిత్రంలో శ్రీరాముడిగా మహేశ్‌బాబు దాదాపు 30 నిమిషాలు కనిపిస్తారని, ఈ ఎపిసోడ్ అత్యద్భుతంగా ఉంటుందని ఆల్రెడీ ఈ చిత్రదర్శకుడు రాజమౌళి చెప్పారు.

ఆగస్టు 9న మహేశ్‌బాబు బర్త్ డే. ఈ సందర్భంగా 'వారణాసి' సినిమాలో శ్రీరాముడు గెటప్‌లో ఉన్న మహేశ్‌బాబు లుక్ బయటకు రావొచ్చనే టాక్ ఫిల్మ్‌నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. అంతేకాదు... విభిన్న కాలమానాల్లో ఈ సినిమా కథనం సాగుతుందని, లార్డ్ శివగానూ మహేశ్‌బాబు కనిపిస్తారనే ప్రచారం సాగుతోంది. అయితే ఈ అంశాలపై అధికారిక సమాచారం అందాల్సి ఉంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ హైదరాబాద్‌లో జరుగుతోంది. ఇంకా 80 రోజుల షూటింగ్ జరిగితే 'వారణాసి' సినిమా చిత్రీకరణ మొత్తం పూర్తవుతుంది.

ఇప్పటికే ఈ సినిమాలోని మేజర్ యాక్షన్ సీక్వెన్స్, ప్రధాన సన్నివేశాల చిత్రీకరణ పూర్తయింది. కేవలం కథను అనుసంధానించే సన్నివేశాల చిత్రీకరణే జరుగుతోందని ఇటీవల పారిస్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో రాజమౌళి తెలిపారు. ఈ సినిమాలోని మందాకిని పాత్రలో ప్రియాంకా చోప్రా, కుంభ పాత్రలో పృద్విరాజ్ సుకుమారన్ నటిస్తున్నారు. శివభక్తుడి పాత్రలో ప్రకాష్ రాజ్ కనిపిస్తారు. తండ్రీకొడుకుల అనుబంధం నేపథ్యంలో సాగే ఈ సాహ సోపేతమైన జర్నీ సినిమాను కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ఈ సినిమా విడుదల కానుంది.

**సత్యలోకం**

చిరంజీవి హీరోగా నటించిన అడ్వెంచరస్ యాక్షన్ అండ్ మైథాలజీ సినిమా 'విశ్వంభర'. ఈ చిత్రంలో త్రిష హీరోయిన్‌గా నటించగా మరో లీడ్ రోల్‌లో ఆషికా రంగనాథ్ నటించారు. వశిష్ఠ దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ పతాకంపై విక్రమ్ రెడ్డి సమర్పణలో వంశీ కృష్ణారెడ్డి, ప్రమోద్ ఉప్పలపాటి నిర్మించారు. ఈ సినిమా ఈపాటికే విడుదల కావాల్సింది. కానీ వీఎఫ్ఎక్స్ వర్క్స్, క్వాలిటీ విషయంలో ఏమాత్రం రాజీ లేకుండా, సిల్వర్ స్క్రీన్‌పై ఈ సినిమాను ప్రేక్షకులకు అద్భుతంగా చూపించాలని 'విశ్వంభర' టీమ్ ప్రయత్నిస్తోంది. అందుకే ఈ సినిమా విడుదల ఆలస్యం అవుతోంది.

అయితే ఈ చిత్రానికి సంబంధించిన వీఎఫ్ఎక్స్ వర్క్స్, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పూర్తి కావొచ్చాయి. దీంతో ఈ సినిమాను అక్టోబరు 16న విడుదల చేయాలనే ఆలోచనలో ఉన్నారట మేకర్స్. "పైన 7, కింద 7... మొత్తం 14 లోకాలు ఉన్నాయి. యమలోకం, స్వర్గం, పాతాళం... ఇలా ఎవరికి తోచిన విధంగా వారు ఈ 14 లోకాలను చూపించారు.

కానీ 14 లోకాలను దాటి, బ్రహ్మదేవుడు ఉండే సత్య లోకాన్ని 'విశ్వంభర' సినిమాలో చూపించాను. హీరో డైరెక్ట్‌గా ఈ సత్య లోకానికి ఎలా వెళ్తాడు? హీరోయిన్‌ను ఎలా తిరిగి తెచ్చుకుంటాడు? అన్నదే 'విశ్వంభర' సినిమా కథనం'' అని దర్శకుడు వశిష్ఠ ఓ సందర్భంలో పేర్కొన్నారు. మరి... సత్య లోకం నుంచి హీరోయిన్‌ను హీరో ఎలా తీసుకురాగలిగాడు? అన్న అంశాలను థియేటర్స్‌లో విజువల్‌గా ఎక్స్‌పీరియన్స్ చేయాలంటే దసరా పండగ వరకు ప్రేక్షకులు వేచి చూడాల్సిందే.

**గాడ్ ఆఫ్ వార్**

'యమదొంగ' సినిమాలో యముడు పాత్రలో ఎన్టీఆర్ కనిపిస్తే ఆయన అభిమానులు మురిసిపోయారు. ఓ పూర్తి స్థాయి మైథాలజీ సినిమాలో సిల్వర్ స్క్రీన్‌పై ఎన్టీఆర్ కనిపిస్తే చూడాలని ఆయన అభిమానులు కోరుకుంటున్నారు. ఆ సమయం వచ్చేసింది. ఎన్టీఆర్ హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ మైథాలజీ సినిమా గురించిన అనౌన్స్‌మెంట్ వచ్చిన సంగతి తెలిసిందే. హారిక అండ్ హాసిని, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు), నందమూరి కళ్యాణ్‌రామ్ ఈ సినిమాను నిర్మించనున్నారు.

ఈ సినిమాకు 'గాడ్ ఆఫ్ వార్' అనే టైటిల్‌ను మేకర్స్ అనుకుంటున్నారనే ప్రచారం సాగుతోంది. ఈ చిత్రంలో దేవతల సర్వ సైన్యాధ్యక్షుడు, లార్డ్ కుమారస్వామిగా ఎన్టీఆర్ నటించనున్నారని తెలిసింది. కొంత కాలం క్రితం లార్డ్ మురుగన్ అనే బుక్ ఎన్టీఆర్ చేతిలో కనిపించింది. దీంతో ఈ సినిమాపై ఎన్టీఆర్ ప్రిపరేషన్ ఆల్రెడీ మొదలైందనే టాక్ ఫిల్మ్‌నగర్‌లో వినిపిస్తోంది.

అయితే ప్రస్తుతం 'డ్రాగన్' సినిమాతో బిజీగా ఉన్నారు ఎన్టీఆర్. ఈ సినిమా రెండు భాగాలుగా విడుదల కానుందనే ప్రచారం సాగుతోంది. అలాగే తమిళ దర్శకుడు నెల్సన్‌తో ఎన్టీఆర్ ఓ సినిమా చేయాల్సి ఉంది. దీంతో 'గాడ్ ఆఫ్ వార్' సినిమా చిత్రీకరణ ప్రారంభం కావడానికి కొంత సమయం పడుతుందని ఊహించవచ్చు.

☐ 'కేజీఎఫ్, సలార్' వంటి చిత్రాలను తీసిన దర్శకుడు ప్రశాంత్ నీల్ ఓ మైథాలజీ కథను సిద్ధం చేసుకున్నారు. ఈ సినిమాకు 'రావణం' అనే టైటిల్‌ను ఆయన అనుకుంటున్నారని ప్రచారం జరుగుతోంది. అయితే ఈ మైథాలజీ సినిమాలో ప్రభాస్ లేదా అజిత్ హీరోగా నటించే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. కాగా ప్రశాంత్ నీల్ ప్రస్తుతం 'డ్రాగన్' సినిమా చేస్తున్నారు. ఆ తర్వాత ప్రభాస్‌తో 'సలార్ 2', యశ్‌తో 'కేజీఎఫ్ 3' సినిమాలు చేయాల్సి ఉంది. ఈ సినిమాలన్నీ పూర్తయిన తర్వాత 'రావణం' సినిమాను ప్రశాంత్ నీల్ సెట్స్‌కు తీసుకుని వెళ్తారని ఊహించవచ్చు.

మరోవైపు ప్రభాస్ హీరోగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ఓ సినిమాకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇదొక మైథాలజీ సినిమా సబ్జెక్ట్ అని తెలిసింది. ఈ సినిమాకు 'బ్రహ్మరాక్షస' అనే టైటిల్‌ను మేకర్స్ అనుకుంటున్నారని, ప్రభాస్ ప్రస్తుత కమిట్‌మెంట్స్ పూర్తయిన తర్వాత ఈ సినిమా గురించిన పూర్తి స్థాయి అధికారిక ప్రకటన రానుందని ఫిల్మ్‌నగర్ సమాచారం. ప్రశాంత్ వర్మ ఒకవైపు 'జై హనుమాన్' సినిమాను డైరెక్ట్ చేస్తున్నప్పటికీ వీలైనప్పుడు 'బ్రహ్మరాక్షస' సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్‌స్‌పై కూడా దృష్టి పెడుతున్నారని తెలిసింది.

కన్నడ ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ ఈ సినిమాను నిర్మించనుందట. ఈ రెండు సినిమాల సంగతి ఇలా ఉంచితే... ప్రస్తుతం నాగ్ అశ్విన్ డైరెక్షన్‌లోని 'కల్కి సినిమాటిక్ వర్స్'లో భాగంగా రూపొందిన తొలి సినిమా 'కల్కి 2898 ఏడీ'. ఈ మైథాలజీ అడ్వెంచరస్ యాక్షన్ డ్రామాలో భైరవగా, కర్ణుడిగా ప్రభాస్ కనిపించిన సంగతి తెలిసిందే. ఈ మైథాలజీ కమ్ సైన్స్ ఫిక్షన్ డ్రామాను వైజయంతీ మూవీస్ సంస్థ నిర్మిస్తోంది. ప్రస్తుతం 'కల్కి 2' సినిమా చిత్రీకరణ జరుగుతోంది. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్ ఈ చిత్రంలోని ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

☐ ఇటీవలే 'పెద్ది' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు రామ్‌చరణ్. ఈ సినిమా తర్వాత సుకుమార్ డైరెక్షన్‌లో రామ్‌చరణ్ హీరోగా నటించాల్సిన మూవీ సెట్స్‌కు వెళ్తుంది. అయితే బాలీవుడ్‌లో 'కిల్' అనే యాక్షన్ మూవీతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు నిఖిల్ నగేష్ భట్ ఓ మైథాలజీ స్టోరీని రెడీ చేశారట. ఈ కథలో రామ్‌చరణ్ హీరోగా నటించనున్నారనే ప్రచారం సాగుతోంది. ఈ అంశాలపై అధికారిక సమాచారం అందాల్సి ఉంది.

**శాపం ఎందుకు?**

మహేంద్రగిరిలో కొలువుదీరిన వారాహి అమ్మవారి ఆలయం నేపథ్యంలో రూపొందుతున్న సినిమా 'మహేంద్రగిరి వారాహి'. ఈ మైథాలజీ అండ్ డివోషనల్ యాక్షన్ థ్రిల్లర్‌లో సుమంత్ హీరోగా నటించారు. మాళవిక నాయర్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి గోస్వామి, బ్రహ్మనందం ఈ సినిమాలోని ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు. సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో మధు కాలిపు, లక్ష్మణ్ నిర్మించిన ఈ సినిమా త్వరలోనే విడుదల కానుంది.

ఇటీవల ఈ సినిమా టీజర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. ఇందులో మైథాలజీ అంశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మహేంద్రభూపతి మహారాజు వంశానికి ఉన్న శాపం, మహేంద్రగిరి అమ్మవారి ఆలయం చుట్టూ నెలకొన్న మిస్టరీ, ఈ మిస్టరీని ఛేదించేందుకు హీరో చేసే ప్రయత్నాల నేపథ్యంలో ఈ సినిమా కథనం సాగుతుందని టీజర్ స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీపై ఓ స్పష్టత రానుంది.

**తొలిసారిగా...!**

ఇరవైకి పైగా సినిమాలు చేశారు అల్లు అర్జున్. ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ చేస్తున్న 'రాకా' ఆయన కెరీర్‌లోని 22వ చిత్రం. ఈ సినిమా షూటింగ్ ఈ ఏడాదే పూర్తవుతుంది. మేజర్ షూటింగ్ ముంబైలో జరుగుతోంది. కాగా, అల్లు అర్జున్ తర్వాతి చిత్రం తమిళ దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో ఖరారైంది. ఈ ఏడాదే ఈ సినిమా చిత్రీకరణను ప్రారంభించనున్నట్లుగా మేకర్స్ ఆల్రెడీ ప్రకటించారు.

అయితే ఈ సినిమాలో కొన్ని మైథలాజికల్ ఎలిమెంట్స్ ఉన్నాయని, ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ స్క్రిప్ట్ వర్క్ చేస్తున్నారని, ఇటీవలే అల్లు అర్జున్‌కు కథ పరంగా ఓ నరేషన్ ఇచ్చారని తెలిసింది. ముంబైలో లుక్ టెస్ట్ కూడా పూర్తయింది. అల్లు అర్జున్ ఎప్పుడైతే 'రాకా' సినిమా చిత్రీకరణను పూర్తి చేస్తారో అప్పుడు లోకేష్ కనగరాజ్‌తో సినిమాను సెట్స్‌పైకి తీసుకువెళతారు. కెరీర్‌లో అల్లు అర్జున్ తొలిసారి మైథాలజీ అంశాలున్న సినిమా చేయనున్నారు. మరి... అల్లు అర్జున్ కోసం లోకేష్ కనగరాజ్ ఏ తరహా మైథలాజికల్ ఎలిమెంట్స్‌తో కథను సిద్ధం చేస్తున్నారనే ఆసక్తి సర్వత్రా నెలకొని ఉంది. ఈ సినిమా 2028 ద్వితీయార్ధంలో విడుదల కావొచ్చు.

**దశావతార ఆలయం**

శతాబ్దాల క్రితం నాటి పవిత్రమైన దశావతార ఆలయం నేపథ్యంలో రూపొందుతున్న సినిమా 'హైందవ'. ఈ చిత్రంలో బెల్లంకొండ సాయిశ్రీనివాస్ హీరోగా నటిస్తున్నారు. సంయుక్త హీరోయిన్‌గా నటిస్తున్నారు. లుధీర్ బైరెడ్డి దర్శకత్వంలో మూన్ షైన్ పిక్చర్స్ పతాకంపై మహేశ్ చందు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. కాగా, దేవుడి విగ్రహాలను, దేవాలయాలను తమ స్వార్థం కోసం వాడుకునే దుష్ట శక్తులను దైవం ఏ రూపంలో శిక్షిస్తుంది? ఎవరి ద్వారా ధర్మరక్షణకు సంకల్పిస్తుంది? అన్న అంశాలతో పాటు కొన్ని మైథాలజీ ఎలిమెంట్స్‌తో ఈ రూపొందుతోందని తెలిసింది. ఇప్పటికే ఈ సినిమా చిత్రీకరణ సగానికి పైగా పూర్తయింది. గత ఏడాది జనవరిలోనే టీజర్‌ను రిలీజ్ చేశారు. అయితే భారీ స్థాయిలో వీఎఫ్ఎక్స్ వర్క్‌స్‌తో కూడుకున్న సినిమా ఇది. దీంతో ఈ సినిమా మేకింగ్ కాస్త స్లోగా సాగుతోందని సమాచారం. త్వరలోనే ఈ సినిమాను గురించిన కొత్త అప్‌డేట్ రానుందట.

**జై హనుమాన్**

'ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్'లో భాగంగా రూపొందిన సినిమా 'హను-మాన్'. ఈ సినిమాకు సీక్వెల్‌గా 'జై హను-మాన్' సినిమా రానుంది. 'హను-మాన్' చిత్రంలో తేజ సజ్జ హీరోగా నటిస్తుండగా, 'జై హను-మాన్' చిత్రంలో కన్నడ ప్రముఖ దర్శక-నిర్మాత, నటుడు, 'కాంతార' ఫేమ్ రిషబ్ శెట్టి హీరోగా నటిస్తున్నారు. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవి శంకర్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

ఆల్రెడీ ఈ సినిమా చిత్రీకరణ మొదలైంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ చిత్రంలో నటుడు-నిర్మాత రానా కూడా భాగమయ్యారని, ప్రస్తుతం రిషబ్-రానాల మధ్య వచ్చే ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరణ షూటింగ్ జరుగుతోందని తెలిసింది. అలాగే 'హను-మాన్' హీరో తేజ సజ్జ కూడా ఈ చిత్రంలో భాగమయ్యారు. ఈ చిత్రంలో తేజ సజ్జ ఓ కీలక పాత్రలో కనిపించనున్నట్లు తెలిసింది. వచ్చే ఏడాది ఈ సినిమా విడుదల కావొచ్చు.

☐ ఇటు కోలీవుడ్‌లోనూ మైథాలజీ సినిమాలు తెరకెక్కుతున్నాయి. లార్డ్ కుమారస్వామి జీవితం ఆధారంగా 'తమిళ్ మురుగన్' అనే సినిమాను ప్రకటించారు ధనుష్ . ఈ చిత్రానికి వెట్రిమారన్ దర్శకత్వం వహించనున్నారు. ధనుష్ ఈ సినిమాను నిర్మించనున్నారు. ఇటీవలే ఈ సినిమాను అధికారికంగా ప్రకటించారు. అలాగే శివకార్తికేయన్ 'సీయోన్' చిత్రం కూడా మైథాలజీ అంశాలతోనే రూపొందుతోందని తెలిసింది. శివకుమార్ మురుగేశన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా లో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ రూరల్ యాక్షన్ డ్రామాను కమల్‌హాసన్, ఆర్. మహేంద్రన్ నిర్మిస్తున్నారు. ఈ ఏడాది అక్టోబరులో ఈ సినిమా విడుదల కానుంది.

☐ భారతీయ సినీ పరిశ్రమలో యానిమేషన్ సినిమాలు ఊపందుకుంటున్నాయి. అశ్విన్ కుమార్ దర్శకత్వంలోని 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్' నుంచి వచ్చిన తొలి భాగం 'మహావతార్ నరసింహా'. 2025లో విడుదలైన ఈ యానిమేషన్ సినిమా బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ. 300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి అందర్నీ ఆశ్చర్యపరిచింది. దీంతో భారతీయ పురాణాలు, ఇతిహాసాల ఆధారంగా యానిమేషన్ సినిమాలను తెరకెక్కించేందుకు దర్శక-నిర్మాతలు చాలా ఆసక్తి చూపిస్తున్నారు.

ఈ క్రమంలో 'కార్తికేయ, కార్తికేయ 2' చిత్రాల ఫేమ్ చందు మొండేటి దర్శకత్వంలో వాయుపుత్ర అనే సినిమా అనౌన్స్‌మెంట్ వచ్చింది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ సినిమాను నిర్మిస్తున్నారు. అలాగే అరుణ్‌కుమార్ రాపోలు దర్శకత్వంలో 'హనుమత్ సుందరకాండ' అనే యానిమేషన్ సినిమా ప్రకటన వచ్చింది. మోషన్ క్యాప్చర్ టెక్నాలజీతో నిశ్చిత సేతు, హరినాథ్ దేవర ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమాను అధికారికంగా ప్రకటించారు. అలాగే కాళికాదేవి కథలను యానిమేషన్ సినిమాల రూపంలో తీసుకువచ్చేందుకు ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ సన్నాహాలు చేస్తోందనే టాక్ ఫిల్మ్‌నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది.


ఇంకా 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్' నుంచి 'మహావతార్ పరశురామ్, మహావతార్ రఘునందన్, మహావతార్ ద్వారాకాదీశ్ , మహావతార్ గోకులనంద, మహావతార్ కల్కి పార్ట్ 1, మహావతార్ కల్కి పార్ట్ 2' సినిమాల ప్రకటన వచ్చిన సంగతి తెలిసిందే. హోంబలే ఫిల్మ్స్, క్లీమ్ ప్రొడక్షన్స్ సంస్థలు ఈ యానిమేషన్ సినిమాలను నిర్మించనున్నాయి. 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్' నుంచి రెండు సంవత్సరాలొక సినిమా చొప్పున విడుదలయ్యేలా ప్లాన్ చేస్తున్నామని 'మహాతార్ సినిమాటిక్ యూనివర్స్' దర్శకుడు అశ్విన్ కుమార్ ఓ సందర్భంలో పేర్కొన్న సంగతి గుర్తుండే ఉంటుంది. ఈ కోవలో మరికొన్ని యానిమేషన్ సినిమాలు ఉన్నాయి.



## నాని–నితిన్ కాంబోలో కొత్త ప్రాజెక్టు.. హీరోయిన్‌గా రుక్మిణి వసంత్?

నేచురల్ స్టార్ హీరో నాని నిర్మాతగా, నితిన్ హీరోగా ఒక కొత్త సినిమా దాదాపు ఖరారైనట్టే సమాచారం. గత ఏడాది వచ్చిన 'దండోరా' చిత్ర దర్శకుడు మురళీకాంత్ చెప్పిన కథ నానికి నచ్చడంతో, తన సొంత బ్యానర్‌పై ఈ ప్రాజెక్టు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ సినిమాలో హీరోయిన్‌గా రుక్మిణి వసంత్ పేరు వినిపిస్తోంది. ఇటీవల ఆమెతో ఈ చిత్రంపై చర్చలు జరిగాయి. అనంతరం రుక్మిణి నుంచి సరే చూద్దాం అన్న స్థాయిలోనే మాట ముగిసిందని సమాచారం. కానీ ఈ సినిమాలో నితిన్ సరసన రుక్మిణి వసంత్ ఫిక్స్ అయింది అంటూ ఇప్పటికే సోషల్ మీడియాలో వార్తలు వచ్చేశాయి.

ప్రస్తుతం నితిన్ ఓ సినిమా షూట్‌లో ఉన్నాడు. అక్టోబర్ నెల వరకు ఆయన బిజీగా ఉండే అవకాశం ఉంది. రుక్మిణి కూడా వరుస సినిమాలతో బిజీగా ఉంది. అక్టోబర్ నాటికి ఆమె తన కాల్షీట్లు సర్దుబాటు చేయగలనో లేదో అనే అనుమానం వ్యక్తం చేసింది. ఈ ప్రాజెక్టుపై ఇంతవరకు మాత్రమే చర్చలు జరిగాయి. అధికారికంగా దీనిపై రుక్మిణి ఎలాంటి హామీ ఇవ్వలేదు. నాని కూడా ప్రస్తుతం 'ది ప్యారడైజ్' షూట్‌లో ఉన్నాడు. మరో నెల రోజుల్లో ఆ సినిమా షూటింగ్ అయిపోతుంది. ఆ తర్వాతే ఈ కొత్త ప్రాజెక్టుపై స్పష్టత ఇవ్వనున్నాడు. ఆ తరువాతే రుక్మిణి వసంత్ ఈ సినిమాలో ఉంటుందో లేదో తేలిసే అవకాశం ఉంది.



## ఆ క్రెడిట్ నాకు దక్కాలి: తాప్సీ

ఇంటర్నెట్ డెస్క్: గత కొన్ని సంవత్సరాలుగా హిందీ సినిమాల్లో తనదైన స్టైల్‌తో గుర్తింపు తెచ్చుకున్నారు నటి తాప్సీ పింక్, థప్పడ్, సాండ్ కి ఆంఖ్, బద్లా, హసీనా దిల్‌రుబ, ముల్క్ లాంటి సినిమాలతో మంచి విజయం సాధించారు. ఇటీవల ఆమె పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అందరూ భయపడే విషయాలల్లో తాను రిస్క్ తీసుకున్నారని వెల్లడించారు.

**ఈ వారం బాక్సాఫీస్ వద్ద ఏకంగా 9 చిత్రాలు.. ఓటీటీలో వీటిదే హవా**

" 'ఇది కమర్షియల్‌గా ఆడదు' అని అందరూ అనుకునే సినిమాల్లో నేను ధైర్యంగా నటించాను. నాకు నేను ఇచ్చుకునే క్రెడిట్ ఇదే. ప్రతి సినిమా రూ.100 కోట్లు వసూలు చేయాలని నేను ఎప్పుడూ అనుకోలేదు. ఇది మంచి సినిమా అవుతుంది. ప్రేక్షకులు తప్పకుండా ఇష్టపడతారు అనే నమ్మకంతో కథల్ని ఎంపిక చేసుకుంటాను. అందుకే ఆ క్రెడిట్ నాకు దక్కాలి. ఒక సినిమా సక్సెస్ కావాలంటే హీరోనే కాదు.. దర్శకుడు, నిర్మాత, రైటర్, టీమ్, ప్రేక్షకులు అందరూ కారణమే. నటిగా కొత్త కథలను నమ్మి ముందుకు అడుగు వేయాలని భావిస్తాను." అని తాప్సీ చెప్పారు. కొంతకాలంగా తాప్సీ సోషల్ మీడియాకు దూరంగా ఉన్నారు. వ్యక్తిగత కారణాల వల్ల ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. తాజాగా తన అభిమానుల్ని 'మీరు నా దగ్గర నుంచి ఎలాంటి కంటెంట్ కోరుకుంటున్నారు?' అని అడిగారు. దీంతో మళ్లీ ఆమె సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటారని తెలుస్తోంది.



## మధ్య తరగతి కష్టాలను చెప్పడం గొప్ప కళ: శ్రీకాంత్

''మధ్యతరగతి వాళ్లు పడే కష్టాలను వినోదాత్మకంగా చెప్పడం ఒక గొప్ప కళ. ఆ విషయంలో నాగేశ్వర్ రెడ్డిగారు అద్భుత విజయం సాధించారు. మనకు కష్టాలు వచ్చినప్పుడు దేవుడికే చెప్పుకుంటాం. అలాంటి నేపథ్యంలో వినోదాత్మకంగా రూపొందిన 'మిస్టర్ మిడిల్ క్లాస్'లో నటించడం హ్యాపీగా ఉంది'' అన్నారు శ్రీకాంత్. జి. నాగేశ్వర్ రెడ్డి దర్శకత్వంలో శ్రీకాంత్, లయ జంటగా రాజేంద్ర ప్రసాద్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'మిస్టర్ మిడిల్ క్లాస్'. జీకే-సీఎన్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 17న రిలీజ్ కానుంది. ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్, ట్రైలర్ విడుదల వేడుకకు దర్శకులు వీవీ వినాయక్, దశరథ్, రచయిత కోన వెంకట్ ముఖ్య అతిథులుగా హాజరై, 'మిస్టర్ మిడిల్ క్లాస్' ట్రైలర్ సర్‌ప్రైజింగ్‌గా అనిపించింది. ఈ మూవీ మిడిల్ క్లాస్‌ని మాత్రమే కాదు... అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందని నమ్ముతున్నాం'' అని పేర్కొన్నారు. జి. నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ-''శ్రీకాంత్ మరో బ్లాక్‌బస్టర్ సాధించబోతున్నారని గ్యారెంటీగా చెబుతున్నాను'' అని తెలిపారు. ''మిస్టర్ మిడిల్ క్లాస్' సినిమా చూసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను'' అన్నారు నిర్మాత చందు.

## నెలకు ఇరవై కథలు వింటున్నాను



తిరువీర్, ఐశ్వర్యా రాజేష్ జంటగా నటించిన చిత్రం 'ఓ..! సుకుమారి'. భరత్ దర్శన్ దర్శకత్వంలో మహేశ్వర్ రెడ్డి మూలి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 17న విడుదల కానుంది. మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో తిరువీర్ మాట్లాడుతూ-''ఈ సినిమాలో నేనొక అప్‌కమింగ్ పొలిటీషియన్ పాత్రలో నటించాను. ఒక అమ్మాయి గుండె వేగం సాధారణ స్థాయిని దాటితే ఆమె శరీరం నుంచి ఎలక్ట్రిక్ షాక్ జనరేట్ అవుతుంది. అలాంటి అమ్మాయి జీవితంలోకి ప్రేమించిన అబ్బాయి వచ్చిన తర్వాత ఏం జరిగింది? అన్నదే ఈ సినిమా కథాంశం. ఈ సినిమా కథ కొత్తగా, ఆసక్తిగా ఉంటుంది. ప్రేక్షకులను నవ్వించడంతో పాటు భావోద్వేగానికి గురి చేస్తుంది. నేను నటించిన సినిమాలకు నిర్మాతలకు డబ్బులు వచ్చి, దర్శకుడికి పేరు వస్తే చాలనుకుంటాను. ఒకప్పుడు సినిమాల్లో నటించేందుకు నా ఫొటోలు తీసుకుని, ఆఫీసుల చుట్టూ తిరిగాను. అలాంటిది ఇప్పుడు నాతో సినిమాలు చేస్తే బిజినెస్ జరుగుతోందని భావించి, దర్శక-నిర్మాతలు నాతో పని చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఈ లెక్కన నేను కంఫర్టబుల్ ప్లేస్‌లోనే ఉన్నానని అనుకుంటున్నాను. ఇక నెలకు దాదాపు 20 కథలు వింటాను. వీటిలో నాకు నచ్చిన కథలు చేస్తున్నాను. నా తర్వాతి చిత్రం 'భగవంతుడు' కొత్తగా ఉంటుంది. అలాగే అమెజాన్ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌కు ఓ వెబ్ సిరీస్ చేస్తున్నాను'' అని అన్నారు.

# ఎట్టకేలకు ఒక విజయం

**తొలి వన్డేలో భారత్ గెలుపు**
**6 వికెట్లతో ఇంగ్లండ్ చిత్తు**
**రాణించిన గిల్, అక్షర్, సుందర్**
**రేపు కార్డిఫ్‌లో రెండో వన్డే**

బర్మింగ్‌హామ్: ఫార్మాట్ మారింది... ఫలితం మారింది... ఐర్లాండ్-ఇంగ్లండ్ పర్యటనలో ఒక్క గెలుపు కోసం ఎదురు చూస్తున్న భారత అభిమానులకు ఎట్టకేలకు ఊరట దక్కింది. టి20ల్లో ఆరు పరాజయాల తర్వాత వన్డేల్లో సరైన ఆరంభం లభించింది. ఇంగ్లండ్‌తో మంగళవారం జరిగిన తొలి వన్డేలో భారత్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ 47.5 ఓవర్లలో 258 పరుగులకే ఆలౌటైంది. జో రూట్ (76 బంతుల్లో 76 నాటౌట్; 6 ఫోర్లు, 1 సిక్స్), లియామ్ డాసన్ (83 బంతుల్లో 68; 6 ఫోర్లు 1 సిక్స్) అర్ధ సెంచరీలు చేశారు.

ఇంగ్లండ్ 107/6తో ఇబ్బందుల్లో ఉన్న దశలో రూట్, డాసన్ కలిసి జట్టును ఆదుకున్నారు. వీరిద్దరు ఏడో వికెట్‌కు 22.2 ఓవర్లలో 121 పరుగులు జోడించారు. అనంతరం భారత్ 45.2 ఓవర్లలో 4 వికెట్లకు 262 పరుగులు చేసి గెలిచింది. కెప్టెన్ శుబ్‌మన్ గిల్ (75 బంతుల్లో 80 రిటైర్ట్‌హర్ట్; 11 ఫోర్లు, 1 సిక్స్), అక్షర్ పటేల్ (52 బంతుల్లో 57 నాటౌట్; 5 ఫోర్లు, 1 సిక్స్), వాషింగ్టన్ సుందర్ (63 బంతుల్లో 52 నాటౌట్; 4 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీలు చేశారు. అక్షర్, సుందర్ ఐదో వికెట్‌కు 105 బంతుల్లో అభేద్యంగా 102 పరుగులు జత చేశారు. సిరీస్‌లో భారత్ 1-0తో పైచేయి సాధించగా... కార్డిఫ్‌లో రేపు రెండో వన్డే జరుగుతుంది.

**కీలక భాగస్వామ్యం...**

భారత బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేయడంలో ఆరంభంలో స్కోరు చేయడానికి ఇంగ్లండ్ బాగా ఇబ్బంది పడింది. 13వ బంతికి గానీ బెతెల్ (14) తొలి పరుగు తీయలేకపోగా, 7 ఓవర్లలో జట్టు 20 పరుగులే చేసింది. బుమ్రా తన తొలి స్పెల్‌ను 4-0-8-0తో ముగించాడు. ఈ దశలో గుర్నూర్ తొలి ఓవర్లో 2 సిక్స్‌లు, ఫోర్ బాది దూకుడు ప్రదర్శించిన బెన్ డకెట్ (45 బంతుల్లో 43; 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) అతని రెండో ఓవర్లో మరో 2 ఫోర్లు కొట్టాడు. అయితే గుర్నూర్ తన తర్వాతి ఓవర్లో ప్రతీకారం తీర్చుకున్నాడు.

ఒకే ఓవర్లో అతను బెతెల్, డకెట్‌లను వెనక్కి పంపించాడు. బుమ్రా చక్కటి బంతితో బ్రూక్ (1) పని పట్టగా... ఒకే ఓవర్లో బట్లర్ (5), స్యామ్ కరన్ (0)లను ప్రసిధ్ అవుట్ చేశాడు. 27 బంతుల వ్యవధిలో 19 పరుగులు మాత్రమే చేసి ఇంగ్లండ్ 5 వికెట్లు చేజార్చుకుంది. ఆపై విల్ జాక్స్ (20) కొద్దిసేపు వికెట్ల పతనాన్ని నిలువరించాడు. అతనూ పెవిలియన్ చేరిన తర్వాత రూట్, డాసన్ భాగస్వామ్యంతో జట్టు కోలుకుంది.

7 పరుగుల వద్ద రూట్ ఇచ్చిన సులువైన రిటర్న్ క్యాచ్‌ను దూబే వదిలేయడం ఇంగ్లండ్‌కు కాస్త కలిసొచ్చింది! ఈ క్రమంలో డాసన్ 65 బంతుల్లో వన్డేల్లో తన తొలి అర్ధసెంచరీ సాధించగా, రూట్ 57 బంతుల్లో కెరీర్‌లో 46వ హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. శతక భాగస్వామ్యం తర్వాత డాసన్‌ను అవుట్ చేసి అక్షర్ ఈ జోడీని విడదీశాడు. ఆ తర్వాత మరో 30 పరుగులకు ఇంగ్లండ్ చివరి 3 వికెట్లు కోల్పోగా, రూట్ అజేయంగా నిలిచాడు.

**రోహిత్, కోహ్లి విఫలం...**

ఛేదనలో భారత్‌కు సరైన ఆరంభం లభించలేదు. తడబడుతూనే ఆడిన రోహిత్ శర్మ (21 బంతుల్లో 11; 1 ఫోర్) భారీ షాట్‌కు ప్రయత్నించి వెనుదిరగ్గా, ఆర్చర్ చక్కటి బంతితో కోహ్లి (5)ని వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. కెప్టెన్ గిల్‌కు మరో ఎండ్ నుంచి శ్రేయస్ అయ్యర్ (35; 2 ఫోర్లు) సహకరించాడు. వీరిద్దరు 101 పరుగులు జత చేశారు. ఈ దశలో తొడ కండరాలు పట్టేయడంతో గిల్ మైదానం వీడగా... మూడు పరుగుల వ్యవధిలో అయ్యర్, రాహుల్ (1) వెనుదిరిగాడు. ఈ దశలో భారత్‌పై కొంత ఒత్తిడి కనిపించింది. అయితే సుందర్, అక్షర్ చక్కటి ప్రదర్శనతో జట్టును గెలుపు దిశగా నడిపించారు. 39 బంతుల్లోనే అక్షర్ నాలుగో అర్ధ సెంచరీ పూర్తయింది. ఆ తర్వాత కూడా ఈ ఇద్దరు ప్రత్యర్థికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా గెలుపు ఖాయం చేశారు. రషీద్ బౌలింగ్‌లో భారీ సిక్స్‌తో సుందర్ 63 బంతుల్లో తన రెండో హాఫ్ సెంచరీని చేరుకోవడంతో పాటు మ్యాచ్‌ను ముగించాడు.

**స్కోరు వివరాలు**

ఇంగ్లండ్ ఇన్నింగ్స్: డకెట్ (సి) బుమ్రా (బి) బ్రార్ 43; బెతెల్ (సి) సుందర్ (బి) బ్రార్ 14; రూట్ (నాటౌట్) 76; బ్రూక్ (సి) రోహిత్ (బి) బుమ్రా 1; బట్లర్ (సి) బ్రార్ (బి) ప్రసిధ్ 5; కరన్ (సి) రాహుల్ (బి) ప్రసిధ్ 0; జాక్స్ (సి) రాహుల్ (బి) దూబే 20; డాసన్ (సి) రోహిత్ (బి) అక్షర్ 68; ఆర్చర్ (సి) సుందర్ (బి) అక్షర్ 12; రషీద్ (స్టంప్డ్) రాహుల్ (బి) అక్షర్ 1; టంగ్ (బి) అక్షర్ 0; ఎక్స్‌ట్రాలు 18; మొత్తం (47.5 ఓవర్లలో ఆలౌట్) 258. వికెట్ల పతనం: 1-61, 2-63, 3-64, 4-80, 5-80, 6-107, 7-228, 8-250, 9-258, 10-258. బౌలింగ్: బుమ్రా 9-0-31-1, ప్రసిధ్ 10-2-50-2, గుర్నూర్ బ్రార్ 9-0-61-2, శివమ్ దూబే 6-0-27-1, సుందర్ 4-0-13-0, అక్షర్ పటేల్ 9.5-0-62-4.

భారత్ ఇన్నింగ్స్: రోహిత్ (సి) బ్రూక్ (బి) కరన్ 11; గిల్ (రిటైర్డ్‌హర్ట్) 80; కోహ్లి (ఎల్బీ) (బి) ఆర్చర్ 5; అయ్యర్ (రనౌట్) 35; సుందర్ (నాటౌట్) 52; రాహుల్ (బి) టంగ్ 1; అక్షర్ (నాటౌట్) 57; ఎక్స్‌ట్రాలు 21; మొత్తం (45.2 ఓవర్లలో 4 వికెట్లకు) 262. వికెట్ల పతనం: 1-43, 2-48, 3-157, 4-160. బౌలింగ్: ఆర్చర్ 10-0-60-1, టంగ్ 10-0-50-1, స్యామ్ కరన్ 10-0-55-1, రషీద్ 5.2-0-34-0, బెతెల్ 1-0-10-0, డాసన్ 2-0-10-0, జాక్స్ 7-0-43-0.







# టెస్టులో అన్నీ బాగా కుదిరాయి

**అందుకే అద్భుత విజయం దక్కింది**
**భారత మహిళల జట్టు కోచ్ మజుందార్**



లండన్: టి20 వరల్డ్ కప్‌లో పేలవ ప్రదర్శన తర్వాత భారత మహిళల క్రికెట్ జట్టు ఇంగ్లండ్‌పై ఏకైక టెస్టులో ఘన విజయంతో సత్తా చాటింది. హర్మన్‌ప్రీత్ బృందానికి ఈ గెలుపు ఊరటనిచ్చింది. ఈ టెస్టులో మన జట్టుకు అన్ని అంశాలు కలిసొచ్చాయని జట్టు చీఫ్ కోచ్ అమోల్ మజుందార్ అభిప్రాయపడ్డాడు. దూకుడు, ఓపిక కలగలిసిన ప్రదర్శనతో ఫలితం రాబట్టామని అతను అన్నాడు. 'అందరూ చెబుతున్నట్లుగా ఈ టెస్టు మ్యాచ్‌లో అన్ని అంశాలు చక్కగా కుదిరాయి. ఏదో ఒక్క అంశం గురించే ప్రత్యేకంగా చెప్పడం లేదు. ప్రాథమిక అంశాలపైనే దృష్టి పెడుతూ అన్ని విధాలా క్రమశిక్షణను ప్రదర్శించాం.

బ్యాటింగ్, బౌలింగ్ బాగా చేయడమే కాదు ఫీల్డింగ్‌లో కూడా ఎంతో మెరుగయ్యాం. మంచి లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేయడం సానుకూల ఫలితం ఇచ్చింది. దూకుడుతో పాటు కాస్త ఓపికను కూడా చూపించాం. ఇవే విజయానికి కారణంగా నిలిచాయి. మాకు మొత్తంగా చాలా మంచి మ్యాచ్‌గా మిగిలిపోయింది' అని మజుందార్ విశ్లేషించాడు. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన యస్తిక భాటియా, క్రాంతి గౌడ్‌లపై కోచ్ ప్రశంసలు కురిపించాడు. క్రాంతి తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్ల ప్రదర్శనతో ఇంగ్లండ్‌ను కుప్పకూల్చగా, యస్తిక సెంచరీతో చెలరేగింది.

'యస్తిక ఇన్నింగ్స్ ఎంతో ప్రత్యేకమైంది. అదీ లార్డ్స్ మైదానంలో రావడం దానిని చిరస్మరణీయంగా మార్చింది. గత రెండేళ్లుగా గాయాలతో బాధపడిన యస్తిక వాటి నుంచి కోలుకొని, ఎన్నో ప్రతికూలతలను అధిగమించి ఇప్పుడు ఇలాంటి బ్యాటింగ్ చేయడం నిజంగా అభినందించదగ్గ అంశం. ముఖ్యంగా ఆమె ఆడిన చక్కటి షాట్లు చూసేవారికి కనువిందు చేశాయి. క్రాంతి బంతిపై నియంత్రణ చూపిన తీరు అద్భుతం. సరైన చోట ఆమె తాను అనుకున్నట్లుగా బంతులు వేయగలిగింది. గుడ్ లెంగ్త్‌లో బౌలింగ్‌తో వికెట్లు రాబట్టింది' అని మజుందార్ వ్యాఖ్యానించాడు. బ్యాటింగ్ విషయంలో భారత జట్టు మొదటినుంచీ పటిష్టంగానే ఉందన్న కోచ్...యస్తిక కీపింగ్ ప్రదర్శనను కూడా కొనియాడాడు.

# నార్వే జట్టుకు నీరాజనం



ఓస్లో (నార్వే): ప్రతిష్టాత్మక 'ఫిఫా' ప్రపంచకప్ క్వార్టర్ ఫైనల్లో ఓడి ఇంటి బాట పట్టిన నార్వే ఫుట్‌బాల్ జట్టుకు స్వదేశంలో ఘనస్వాగతం లభించింది. టోర్నీ ఆసాంతం అసాధారణ ప్రదర్శనతో ఆకట్టుకున్న ఆటగాళ్లకు అభిమానులు బ్రహ్మరథం పట్టారు. ప్రపంచకప్ చరిత్రలో తొలిసారి క్వార్టర్ ఫైనల్‌కు చేరిన నార్వే... ఇంగ్లండ్ చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది. అంతకుముందు ఐదుసార్లు చాంపియన్ బ్రెజిల్‌ను బోల్తా కొట్టించడంతోపాటు ఈ టోర్నీ మొత్తం నార్వే అద్భుత ప్రదర్శన కనబర్చింది. స్టార్ స్ట్రయికర్ ఇర్లింగ్ హాలాండ్ ఏడు గోల్స్‌తో జట్టును ఒంటిచేత్తో నడిపించగా... మైదానం బయట అభిమానులంతా 'వైకింగ్ రో' సంబరాలతో ప్రత్యేకత చాటుకున్నారు.

గ్రూప్ 'ఐ'లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రెండింట గెలిచి 6 పాయింట్లతో నాకౌట్‌కు అర్హత సాధించిన నార్వే జట్టు... ఆ తర్వాత కూడా అదే జోరు కొనసాగించింది. రౌండ్-32లో ఐవరీ కోస్ట్‌పై విజయం సాధించిన నార్వే... ప్రిక్వార్టర్ ఫైనల్లో ఐదుసార్లు చాంపియన్ బ్రెజిల్‌ను మట్టికరిపించింది. దీంతో నార్వే పేరు మారుమోగిపోయింది. ఆరున్నర అడుగుల స్ట్రయికర్ ఇర్లింగ్ హాలాండ్ 5 మ్యాచ్‌ల్లోనే ఏడు గోల్స్ సాధించడంతో పాటు... తన ప్రవర్తనతో ప్రపంచవ్యాప్తంగా అభిమానులను ఆకట్టుకున్నాడు. వరల్డ్‌కప్‌లో చక్కటి ప్రదర్శన అనంతరం సోమవారం స్వదేశానికి చేరుకున్న టీమ్‌కు... అభిమానులకు అనూహ్య స్వాగతం పలికారు.

వేలాది మంది అభిమానులు విమానాశ్రయానికి చేరుకొని 'వైకింగ్ రో' సంబరాలతో హోరెత్తించారు. కనుచూపు మేరంతా అభిమానులతో విమానాశ్రయం జనసంద్రాన్ని తలపించగా... అనంతరం టీమ్ ప్లేయర్లు ఓపెన్ టాప్ బస్సులో ముందుకు సాగారు. దారి పొడవునా అభిమానులు ప్లేయర్లకు శుభాకాంక్షలు తెలుపుతుండగా... నార్వే యువరాజు హాకాన్ డ్రమ్స్ వాయిస్తూ 'వైకింగ్ రో' సంబరాలకు నేతృత్వం వహించడం విశేషం. క్వార్టర్ ఫైనల్లోనూ చక్కటి ఆటతీరు కనబర్చిన నార్వే... అదనపు సమయంలో బెలింగ్‌హామ్ చేసిన గోల్‌తో ఇంగ్లండ్ జట్టు ముందంజ వేసింది.

**ఏంటీ వైకింగ్...**

వరల్డ్‌కప్ సమయంలో నార్వే ప్లేయర్లు, అభిమానులు, ప్రజలు ఇలా ప్రతీ ఒక్కరూ 'వైకింగ్ రో' సంబరాల్లో భాగస్వాములయ్యారు. ఇంతకూ ఏంటీ 'వైకింగ్ రో'... ఎందుకు దానికి అంత ప్రత్యేకత అంటే... ఇది ప్రాచీన నౌకాయాన సంస్కృతికి నిదర్శనం. క్రీస్తు శకం 8వ శతాబ్ద కాలంలో సముద్రయానానికి ప్రత్యేకమైన పడవలు వినియోగించేవారు. లాంగ్‌షిప్స్ అని పిలుచుకునే తేలికపాటి చెక్క పడవలను నడపడంలో నార్వే ప్రజలు అప్పట్లో సిద్ధహస్తులు.

సుదూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు వైకింగ్ యోధులంతా ఒక లయతో... క్రమశిక్షణతో కలిసికట్టుగా పడవలను ముందుకు నడిపేవారు. ఇది వారి బృంద స్ఫూర్తిని ప్రస్ఫుటించేంది. అయితే ఆధునిక కాలంలో వైకింగ్ పడవలు లేకపోయినా... తమ చారిత్రక వారసత్వాన్ని కొనసాగిస్తున్న నార్వే ప్రజలు... ఫుట్‌బాల్ ప్రపంచకప్‌లో ప్లేయర్ల 'టీమ్ స్పిరిట్'కు చిహ్నంగా మైదానంలో 'వైకింగ్ రో' సంబరాలు ప్రారంభించగా... అది ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఫ్యాషన్‌గా మారిపోయింది.





# సెమీస్‌లో ఫ్రాన్స్ ఓటమి.. ఫైనల్‌కు దూసుకెళ్లిన స్పెయిన్

ఫిఫా ప్రపంచకప్ 2026లో స్పెయిన్ జైత్రయాత్ర కొనసాగుతోంది. డల్లాస్ వేదికగా జరిగిన తొలి సెమీఫైనల్లో 20 తేడాతో పటిష్టమైన ఫ్రాన్స్‌ను స్పెయిన్ మట్టికరిపించింది. ఈ అద్భుత విజయంతో స్పెయిన్ జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఫిఫా చరిత్రలో స్పెయిన్ ఫైనల్‌కు అర్హత సాధించడం ఇది రెండో సారి.

**ఒయర్జబాల్ పెనాల్టీ గోల్**

ఈ మ్యాచ్ 21వ నిమిషంలో స్పెయిన్ టీనేజ్ సంచలనం లామైన్ యమల్‌ను ఫ్రాన్స్ డిఫెండర్ లూకాస్ డిగ్నె బాక్స్‌లో ఫౌల్ చేయడంతో స్పెయిన్‌కు పెనాల్టీ లభించింది. ఈ సువర్ణ అవకాశాన్ని స్పెయిన్ స్టార్ ఫార్వర్డ్ మికెల్ ఒయర్జబాల్ గోల్‌గా మలిచి జట్టుకు 10 ఆధిక్యాన్ని అందించాడు. సెకండ్ హాఫ్‌లో కూడా "లా రోజా" జట్టు తమ జోరును కొనసాగించింది. 58వ నిమిషంలో పెడ్రో పోర్రో సూపర్ స్ట్రైక్‌తో మరో గోల్ కొట్టి స్పెయిన్ విజయాన్ని ఖాయం చేశాడు.

అయితే ఈ కీలక మ్యాచ్‌లో కిలియన్ ఎంబాపె సారథ్యంలోని ఫ్రాన్స్ జట్టు తమ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయింది. వరుస తప్పిదాల కారణంగా ఫ్రాన్స్ టోర్నీ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. అదే విధంగా ఫస్ట్ హాఫ్‌లోనే ఫ్రాన్స్ స్టార్ సెంటర్‌బ్యాక్ ఆటగాడు విలియం సాలిబా గాయంతో మైదానాన్ని వీడటం కూడా ఆజట్టును దెబ్బ తీసింది. ఈ టోర్నమెంట్‌లో ఫ్రాన్స్ జట్టు ఒక్క గోల్ కూడా చేయలేకపోవడం ఇదే మొదటిసారి.

# అర్జెంటీనాను ఆపతరమా!

**నేడు రెండో సెమీఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్‌తో ఇంగ్లండ్ 'ఢీ'**



అట్లాంటా: ప్రపంచకప్ ఫుట్‌బాల్ టోర్నీలో రెండో సెమీఫైనల్‌కు రంగం సిద్ధమైంది. డిఫెండింగ్ చాంపియన్ అర్జెంటీనా జట్టుతో నేడు జరిగే పోరులో మాజీ విజేత ఇంగ్లండ్ తలపడనుంది. ప్రపంచకప్ చరిత్రలో అర్జెంటీనా జట్టు సెమీఫైనల్ చేరుకున్న ఆరు పర్యాయాలు విజయం సాధించి ఫైనల్లోకి దూసుకొచ్చింది. మరోవైపు ఇంగ్లండ్ జట్టు 60 ఏళ్ల క్రితం ఒకే ఒక్కసారి ఫైనల్ చేరుకొని ప్రపంచకప్ టైటిల్‌ను సాధించింది. 1966 తర్వాత ఫైనల్ చేరేందుకు ఇంగ్లండ్‌కు రెండుసార్లు అవకాశం వచ్చింది. కానీ ఆ రెండుసార్లు (1990, 2018) ఇంగ్లండ్ సెమీఫైనల్లోనే వెనుదిరిగింది. ఎనిమిదేళ్ల తర్వాత ఫైనల్లో అడుగు పెట్టేందుకు ఇంగ్లండ్‌కు మరో చాన్స్ వచ్చింది. ఇంగ్లండ్, అర్జెంటీనా జట్లు ఇప్పటి వరకు 14 సార్లు తలపడ్డాయి. 6 మ్యాచ్‌ల్లో ఇంగ్లండ్ గెలిచింది. 3 మ్యాచ్‌ల్లో అర్జెంటీనా నెగ్గింది. 5 మ్యాచ్‌లు 'డ్రా'గా ముగిశాయి. ప్రపంచకప్ చరిత్రలో ఈ రెండు జట్లు 5 సార్లు పోటీపడ్డాయి. 3 సార్లు ఇంగ్లండ్... 2 సార్లు అర్జెంటీనా నెగ్గాయి. 2002 ప్రపంచకప్ తర్వాత మళ్లీ అర్జెంటీనాతో ఇంగ్లండ్ 'ఢీ'కొంటోంది. ప్రస్తుత ప్రపంచకప్‌లో రెండు జట్లు ఒక్క మ్యాచ్‌లోనూ ఓడకుండా సెమీఫైనల్‌కు చేరుకున్నాయి. అర్జెంటీనా తరఫున కెప్టెన్ మెస్సీ 8 గోల్స్ సాధించి సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఇంగ్లండ్ తరఫున కెప్టెన్ హ్యారీ కేన్, జూడ్ బెలింగ్‌హమ్ 6 గోల్స్ చొప్పున సాధించి జోరుమీదున్నారు. ఇప్పటి వరకు ప్రపంచకప్‌లో సెమీఫైనల్లో ఓడని అర్జెంటీనాకు ఇంగ్లండ్ షాక్ ఇస్తుందా... లేక నాలుగోసారి సెమీస్‌లో నిష్క్రమిస్తుందా వేచి చూడాలి.